

నేటి దినపత్రిక సూర్య


www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 3 జులై 2025




# కుప్పంను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం



**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన పనుల్ని చేస్తున్నాం**

**స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

రెండు రోజుల కుప్పం నియోజవర్గ పర్యటనలో భాగంగా బుధవారం తుమ్మిసి మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నామన్నారు. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం. రూ.3890 కోట్ల వ్యయం చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకు వస్తామన్నారు. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజక వర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పు చేసి సంక్షేమం చేస్తామ నటం ఏం పరిపాలన..? అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ. గతేడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం. ప్రజలంతా ఆశీర్వ దించబట్టే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నాం. కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన పనుల్ని చేస్తున్నాం. ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన పనులు కూడా పూర్తయ్యాయి. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పని చేసాం. గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశాం. నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.. నేడు దీపం 2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహ దారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నాం. కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంట గ్యాస్ ఉంది. బ్రాండ్ కుప్పం ఎస్టాబ్లిష్ చేస్తాం. గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదు. ఇప్పుడు ఆ దిశగా కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. కుప్పంలో ఎయిర్ పోర్టు రాబోతోంది. ఎయిర్ పోర్టు అంటే

మిగతా 2లో



## స్వర్ణ నారావారిపల్లె-2029 అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను త్వరతగీతన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణ నారావారిపల్లె -2029 అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను త్వరితగతిన సిద్ధం చేసి పనులు చేపట్టాలని, అన్ని గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్వర్ణ నారావారిపల్లె -2029 అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక అధికారిణి సుశీల దేవి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్వర్ణ నారావారిపల్లె-2029లో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్ర మాలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిం చి, నారావారిపల్లి అభివృద్ధిని త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు ప్రణాళికను సిద్ధం చేసుకొని, అనుమతులు కావాల్సిన శాఖల ద్వారా పరిపాలనా ఉత్తర్వులను పొంది పనులను ప్రారంబించి పూర్తి చేయాలని తెలిపారు. వివిధ శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ ద్వారా స్వయం సహాయ సంఘాలకు ఋణాలు మంజూరు చేయా లని, రిటైల్ అవుట్‌లెట్‌లు ఈజీమార్ట్ సహకారంతో రిటైల్ అవుట్‌లెట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రంగానికి సంబంధించి కిచెన్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్‌పై గుర్తించబడిన కుటుంబాలకు శిక్షణ ఇవ్వాలని, వరి పొలాల్లో ద్రవ జీవామృతం సుమారు 1000 ఎకరాలలో పిచికారి చేయాలనీ, రైతుల పొలాల్లో పీఎండీఎస్ కిట్ల

మిగతా 2లో







## అనిమల్ హస్బెండరీ పాలిటెక్నిక్ ప్రవేశాలకు 7వరకు గడువు

**తిరుపతి మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఎస్వీ వెటర్నరీ వర్సిటీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల కాలవ్యవధితో నిర్వహిస్తున్న అనిమల్ హస్బెండరీ పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాలకు ఈనెల 7వ తేదీవరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తుల కోసం వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని కోరారు.

## దోచుకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోండి

**తిరుపతి మేజర్ న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వం నిబంధనకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు ఉసులు చేసి దోచుకుంటున్నా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని బుధవారం ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నారాయణగౌడ్ మాట్లాడుతూ



నగరంలో కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వివిధ రకాల కోర్సుల పేరుతో అమాయక తల్లిదండ్రులను మోసం చేసి లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తూ విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్న కళాశాలల గుర్తింపును రద్దుచేసి విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో రాజశేఖర్ ఉన్నారు.



## వైభవంగా రాజసూయ యాగం

**శ్రీకాళహస్తి రూరల్, మేజంన్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా వెలసిన ద్రౌపతిదేవి సమేత ధర్మరాజస్వామి ఆలయంలో బుధవారం రాజసూయ యాగం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులకు విశేషాలంకరణలు చేసి పట్టణంలో ఊరేగించారు. పట్టణ ప్రజలు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర నిరాజనాలు అర్పించారు. రాత్రి ఆలయ ఆవరణలో ప్రదర్శించిన మహాభారత ఘట్టాలు ఆహతుల్ని ఆవరించాయి.

## చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై జగన్‌కి వివరిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లిక్కర్ కేసులో అక్రమ అరెస్టు నిరసనగా, చేపట్టిన కార్యక్రమాలను చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్ రెడ్డికి మద్దతుగా, పార్టీ



కార్యకర్తలు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టిన వీడియోను చూపించారు.అలాగే ఎన్నికల నాటి నుండి ఇప్పటివరకు తనను గ్రామంలోకి రానివ్వకుండా, టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారని వైయస్ జగన్మోహన్ రెడ్డికి వివరించారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని, పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడవలసిన అవసరంలేదని, ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని ,వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనకు తెలియజేసినట్లు తెలిపారు.

## గ్యాస్ ట్యాంకర్ బోల్తా... తప్పిన పెను ప్రమాదం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా ఓజిలి మండలం పెద్దపరియ జాతీయ రహదారి క్రాస్‌రోడ్డుపై తృటిలో పెనుప్రమాదం తప్పింది. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రమాదమూ జరగకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గుజరాత్ నుంచి చెన్నైకి వెళుతున్న గ్యాస్‌ట్యాంకర్ పెద్దపరియ క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో రోడ్డుపక్కన బోల్తా పడింది. ట్యాంకర్‌లోని గ్యాస్ లీకై ఉంటే పెను ప్రమాదం చోటు చేసుకుని ఉండేది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుప్పం నియోజకవర్గ పర్యటన నిమిత్తం వీ.కోట మీదుగా వెళ్తున్న ఆయన స్థానిక ఎగువ చెక్ పోస్ట్ నందు తన కాన్వాయ్‌ను కొద్దిసేపు ఆపారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## స్వర్ణ నారావారిపల్లె-2029 అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను త్వరతగితన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 100% సోలరైజేషన్ సంబంధించిన పంచాయతీల్లో సర్వీసులను త్వరగా సోలరైజ్ చేయాలని, విద్యా రంగానికి సంబంధించి అన్ని పాఠశాల భవనాలను, డిజిటల్ లైబ్రరీ, మైదానం లెవలింగ్ వంటి వసతుల కల్పన ఏర్పాటు చేయాలని, ఆరోగ్య మహిళా సంక్షేమం ద్వారా మహిళా పోలీసులకు ఆన్‌సైట్ స్క్రీనింగ్ అప్లికేషన్‌లపై శిక్షణ, 8 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధారిత స్క్రీనింగ్‌ల 100% పూర్తి చేయాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి ద్వారా రోడ్లను, త్రాగునీటీ ట్యాంక్లు, 33/11 కెవి ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తి చేయాలని తెలిపారు. నారావారిపల్లియూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, (వ్యక్తిగత మరుగుదొడ్లు) పనులు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని, స్వచ్ఛత కోసం హోం కంపోస్టింగ్ లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టిలకు అందించిన ఈ-ఆటోల వలన రోజు వారి ఆదాయం గతంతో పోలిస్తే ఎంత ఆదాయ రాబడి వస్తుందో తెలుసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చారో, ఎంత మందికి ఉపాది కల్పించారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా చూడాలని స్కూల్ ప్రధాన ఉపాద్యాయులను ఆదేశించారు. పల్లె వనంలు ఏర్పాటు చేయాలనీ, క్యాటిల్ షెడ్లు అన్ని 100శాతం పూర్తి చేయాలనీ, విద్యా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే మిగిలిన శాఖల వారు కావలసిన పరిపాలన అనుమతులను పొంది స్వర్ణ నారావారిపల్లి-2029 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిని సుశీలదేవి, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, డిఎంఅండ్ హెచ్‌ఓ బాలకృష్ణ నాయక్, సిపిఓ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ ఏడి డా.ఏ.ప్రసాద్, ఏపీఎంఐపి సతీష్, మార్కెటింగ్ ఏడి సురేంద్రబాబు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ సురేంద్ర నాయుడు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్.ఈ పి.వి నరేంద్ర కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏఎస్ రాజు, పి.డబ్ల్యు.సి కో-ఆర్డినేటర్ వెంకట్, విద్యా శాఖ, ఐ.సి.డి.ఎస్, నెడ్ క్యాప్, ఆర్‌బి, అటవీ శాఖ, టూరిజం, పిడి గృహ నిర్మాణ శాఖ అధికారి, స్వర్ణ నారావారి పల్లి-2029కి సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రమీల దేవికి సన్మానం

**తిరుపతి మేజర్ న్యూస్ ప్రతినిధి:** డాక్టర్స్ డే వారోత్సవాలను లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవిని జ్ఞాపకతో సత్కరించి లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి వివరించారు. ప్రసూతి వైద్యశాల వద్ద గర్భిణీ స్త్రీల సహాయకులకు 300మందికి ఉచిత అల్పాహార వితరణ చేశారు. 95 మందికి షుగర్, బిపి టెస్టులు చేపట్టారు. సూపరింటెండెంట్ ప్రమీలదేవి లైన్స్‌క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం లైన్స్‌క్లబ్ ఆఫ్ లియోకు సంబంధించి ఇద్దరు రక్తదానం చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం గొప్ప మనసున్న దాతల సహాయ సహకారాలతో గర్భిణీల సహాయకులకు అల్పాహార వితరణ, షుగర్ టెస్ట్‌లు బ్లడ్‌టెస్ట్‌లు చేయించామన్నారు. లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ లైన్ మక్కెన భాస్కర్ మాట్లాడుతూ ఈ ఏడాది లైన్స్ లియో క్లబ్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చక్రపాణి, కోశాధికారి పురుషోత్తం, ఉపాధ్యక్షులు లైన్ శంకర్, లైన్స్ లియో క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## రెండు లారీలు ఢీ - డ్రైవర్ మృతి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:**

రెండు లారీలు ఢీ కొని ఓ డ్రైవర్ మృతి చెందిన సంఘటన తిరుపతి నాయుడు పేట ప్రధాన రహదారి చెర్లోపల్లి సమీపంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు నెల్లూరు నుంచి చేపలు లోడ్ తో వెళుతున్న లారీ చెర్లోపల్లి సమీపానికి రాగానే మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో చేపలు లారీని నడుపుతున్న డ్రైవర్ శోభన బాబు (35) తీవ్రంగా గాయపడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.



## కుప్పం అభివృద్ధికి రూ.1617 కోట్ల ఒప్పందాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణకు సంబంధించి నాలుగు కంపెనీలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రూ.1617 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. హిందాల్కో జనసేవా ట్రస్ట్ భాగస్వామ్యంతో కుప్పంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు కోసం ఒక ఒప్పందం కుదిరింది. మూడేళ్లలో వెయ్యి మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు గానూ హిందాల్కో ముందుకు వచ్చింది. మొత్తం 750 కుటుంబాలకు ఉపాధి కల్పించనుంది. 50 మంది బంగారు కుటుంబాలను కూడా హిందాల్కో ట్రస్ట్ దత్తత తీసుకోనుంది. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి కల్పించనున్నారు. ప్రస్తుతం ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారికీ రీస్కిల్ కార్యక్రమం కింద నైపుణ్యాలను అందించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో ఇ-ఆటోలు, ఇ-బైక్స్, ఇ-స్వీపింగ్ఎలక్ట్రిక్ మెషిన్ల తయారీ కంపెనీ స్థాపనకు గానూ ఇ- రాయస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం కుదిరింది. తద్వారా 410 మందికి ఉపాధి కలుగనుంది. కుప్పం నియోజకవర్గంలో ఇంటింటి చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ఇ-రాయస్ సంస్థ అందించనుంది. రూ.525 కోట్లతో





సమీకృత పాల ఉత్పత్తుల పోషకాహార కాంప్లెక్స్ ఏర్పాటుకు గానూ ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ - కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా 7వేల మందికి ప్రత్యక్ష , పరోక్షంగా ఉపాధి కల్పనతో పాటు స్థానిక పాడి రైతులకు ఏస్ ఇంటర్నేషనల్ సహకారం అందించనుంది. రోజుకు 7.5 లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేసేలా ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు రూ.372.8 కోట్ల పెట్టుబడితో ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతోనూ కడ ఒప్పందం చేసుకుంది. 2 లక్షల మంది రైతులకు లబ్ది కలిగేలా ప్లాంట్‌ను ఎస్వీఎఫ్ సోయా లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. 3వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. ఈ మూడు సంస్థలూ 2026 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ చేపట్టనున్నారు. దీంతో పాటు కుప్పంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేలా ఎస్పీడీసీఎల్ మరో ఒప్పందం చేసుకుంది. మరోవైపు కుప్పం బ్రాండ్ ప్రమోషన్ లో భాగంగా సహజ సిద్దంగా దొరికే వస్తువులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ ప్యాక్ ను స్థానిక ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్త తయారు చేశారు. స్థానికంగా కుప్పంలోనే దొరికే తేనె, జాస్మిన్, రోజ్ టీ, కుప్పం గ్రానైట్, ఆవు నెయ్యి ప్యాకెట్, బాత్ పౌడర్, మిల్లెట్ కుకీస్, కుప్పంలో దొరికే సోప్ నట్స్‌తో గిఫ్ట్ హ్యాంపర్ రూపొందించారు. గిఫ్ట్ హ్యాంపర్ వస్తువులను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించి అభినందించారు.

## రైతులకు సబ్సిడీపై జిప్సం బస్తాలు పంపిణీ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** కృష్ణపట్నం పోర్ట్, అదానీ ఫౌండేషన్ సహకారంతో, కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలిమిటెడ్ ఆధ్వర్యంలో గుమ్మలదిబ్బ, తమ్మినపట్నం, లింగవరం, వెల్లపాలెం, వరగలి, మామిడి, పునుగుంటపాలెం, చింతవరం, కొత్తపాలెం, బల్లవోలు, కాకువారిపాలెం గ్రామాలనుండి వచ్చిన, కె.ఎఫ్.సిఎల్‌లో నమోదు చేసుకున్న అర్హత కలిగిన రైతులకు ప్రతి ఒక్కరికి 10 జిప్సమ్ బ్యాగులు సబ్సిడీ ధరకు బుధవారం అందజేయబడ్డాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రెజరర్ షఫీ, మీడియా, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయినాథ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నవీన్, రైతులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామంలో పరిసర పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గుంటిపల్లి పంచాయతీలోని పలు గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఆయన గ్రామాలను సందర్శించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ తమ నివాసాల పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారాలను తొలగించి, నీటి కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం మండలంలోని 13 గ్రామపంచాయతీల్లోని ఈ నెల పదో తారీకు నుండి ప్రతి ఒక్కరికి విఆర్‌ఎస్ కాల్స్ వస్తాయని అందులో చెత్త సేకరణ పై ప్రజాభిప్రాయం తెలుసుకుంటారని తెలిపారు. అలాగే అన్ని గ్రామపంచాయతీ త్రాగునీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## క్షయ బాధితుడికి ఆర్థిక సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచర్లవారిపాళశ్రీం గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న యజ్దానీబాషకు వైద్య ఖర్చుల కోసం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆరర్థిక సాయం అందించారు. బుధవారం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో 15వేల రూపాయలను ట్రస్ట్ సభ్యులు ప్రజేంద్రరెడ్డి బాధితుడికి అందజేశారు. పారిచర్ల వారి పాలెంలో నివాసం ఉండే యస్దాని గత కొన్నేళ్లగా క్షయ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునేందుకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న అతని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రాజనేని శ్రీనివాసులు నాయుడు వెంటనే స్పందించి వైద్య ఖర్చుల కోసం నగదును అందజేసినట్లు ట్రస్ట్ సభ్యుడు ప్రజేంద్రరెడ్డి తెలియజేశారు.



## నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన మాధవ రెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఏటవాకిలి గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నూతన రేషన్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సి.వి.రెడ్డి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోపూరు మోహన్ టిడిపి ఏటివాకిలి పంచాయతీ అధ్యక్షులు ఆనంద్, వెలుగు సంఘ మిత్ర రమాదేవి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిన్న శేష వాహనంపై ఊరేగిన ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు బుధవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం కీర్తిశేషులు వాసు దేవరాజు వారి కుటుంబ సభ్యులు గౌతమ్ రాజు, రాజు మాధవ రాజు ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భాగవతా దారిని రెడ్డమ్మ వారిచే మానస సంరక్షణ హరికథలు నిర్వహించారు. రాత్రి వీధినాటకం వెంకటేశ్వర నాట్య కళా మండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా క్షత్రియ కులస్తులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే నెలవల

**ఓజిలి, మేజర్‌న్యూస్:** గత వైసీపీ పరిపాలన అరాచక పరిపాలనని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని గత పాలకులు బటన్ నొక్కుడు మోసాలతో అందరిని మోసం చేస్తే. విధ్వంసం, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే ఆ విధ్వంసం నుండి కోలుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని. విధ్వంస విధానాలను గాడిలో పెడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో కూటమి ఏడాది పాలన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కురుగొండలో పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. గడపగడపకు తిరుగుతూ చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథ కాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకుం టూ, ఏదైనా లోపం వల్ల పడని ఎడల వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 840మందికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించామన్నారు, ఇంకా మిగిలిన వారికి రిజిస్టర్ చేసుకొని వారికి తగిన నైపుణ్యం ఇచ్చి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓజిలి తెదేపా మండల కన్వీనర్ విజయ్‌కుమార్ నాయుడు, గున్నం సేవా ట్రస్ట్‌అధినేత మధుసూదన్ రెడ్డి, తెదేపానాయకులు ప్రసాద్ నాయుడు, రవీందర్ రెడ్డి, ఈశ్వర్ రాజు, దాసరి నిరంజన్ పాడి వెంకటసుబ్బయ్య , సుబ్రహ్మణ్యం రాజు, ఖలీల్, రఫీ, కోటి, ప్రభాకర్ నాయుడు, అల్లా బక్షు, శ్రీనివాసులు, కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఉదయ్, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్స్ డే

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్స్ డే సందర్భంగా తహస్సునిస్సా బేగం ఇంపాక్ట్ రీజనల్ ప్రెసిడెంట్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట విస్డం క్లబ్ ప్రెసిడెంట్లు కొత్తకోట లక్ష్మీ ప్రసన్న, పిఎన్.కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ ధనుంజయ ఇంపాక్ట్ ట్రైనర్ సభఅధ్యక్షత వహించారు. తిరుపతిలోని సేవాభావంతో అందిస్తున్న కొంతమంది డాక్టర్లని, వాళ్లు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్‌లో కూడా తమ సేవల్ని అందిస్తున్నందుకు తర్స్ డే సందర్భంగా వాళ్ళని సత్కరించడం జరిగింది. డాక్టర్ కిషోర్ కుమార్ మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ శిరీష డెంటల్ సర్జన్, జోత్స్నా ఆయుర్వేదిక్ డాక్టర్, డాక్టర్ మాధవి, డాక్టర్ పుష్ప ఆక్యుపంచర్ థెరపిస్ట్‌లని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ ట్రెజరర్ హైమావతి, నారీసెల్ డైరెక్టర్ సుజాత, ట్రైనింగ్ డైరెక్టర్ ప్రేమ్, ఇంపాక్ట్ ట్రైనర్ సుబ్రహ్మణ్యం, ఇంపాక్ట్ సభ్యులు పాల్గొన్నారు. రీజనల్ డైరెక్టర్ తహసుని సాబేగం మాట్లాడుతూ ఒక డాక్టర్ కావాలి అంటే పది ఏళ్ల పాటు వాళ్ళ జీవితాన్ని త్యాగం చేయవలసి ఉంటుందని చెప్పారు. ఏ డాక్టర్ అయితే సేవాగుణంతో పనిచేస్తారో వాళ్ళని నారాయణుడిగా భగవాన్ నారాయణుడిగా ప్రజలు కొనియాడుతారన్నారు. ప్రస్తుతం ఉన్న కార్పోరేట్ కార్పొరేట్ సెక్టార్ నుండి కమర్షియల్ డాక్టర్ల చేత డాక్టర్‌కు ఉన్న విలువ తగ్గిపోతుందని. కానీ ఇప్పటికీ చాలామంది డాక్టర్లు సేవా భావంతో మానవతా దృక్పథంతో పని చేస్తున్నారు కాబట్టి ప్రజలు ఇంకా అలాంటి డాక్టర్లని భావిస్తున్నారని తెలియజేశారు. డాక్టర్ శ్రీధర్ వితలం మాట్లాడుతూ డాక్టర్ ప్రొఫెషన్ చాలా గొప్పదని దానికి తగినట్లుగా డాక్టర్లు కూడా సేవాభావంతో పనిచేయడం ముఖ్యమని తెలియజేశారు. ఇంపాక్ట్ సంస్థలో తమ ఒక భాగమై పనిచేస్తున్నందుకు మా తన యొక్క సేవలను అందించే అవకాశం వచ్చినందుకు గంప నాగేశ్వరరావుకి, ఇంపాక్ట్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఇంపాక్టెడ్ ట్రైనింగ్ డైరెక్టర్ ప్రేమ్ మాట్లాడుతూ తమ ఇంపాక్ట్ సంస్థలో ఇంత మంది డాక్టర్లు తమ సేవలను అందిస్తున్నందుకు వాళ్లని అభినందించారు. ఇంపాక్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తను కూడా పాల్గొన్నందుకు చాలా సంతోషపడ్డారు.



## సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబుకు సాటి లేరు :ఎమ్మెల్యే



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** సంక్షేమ పతకాల అమలులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్త శుద్ధితో ముందుకు వెళ్తున్నట్లు ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామ హరిజనవాడలో నిర్మించిన సిమెంట్ రహదారులను ప్రారంభిచారు. ఆయన మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా గతల పాలకుల పాపాలను సరిదిద్దడానికే ఎక్కువ సమయం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఆపాపాలను సరిదిద్దడమే కాకుండా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రాష్ట్రంలో వివిద పరిశ్రమలు, పెట్టుదారుల్లో నమ్మకం కలిగించి ఇక్కడ ఏర్పాటు చేయించడంలో సఫలీకృతం అవుతున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు ముఖ్యమంత్రి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే పింఛన్ మూడు వేల నుంచి 4వేలకు పెంచారని, గ్యాస్ సిలెండర్ల పథకం. తల్లిదీవెన, పొదుపు మహిళలకు సున్నా వడ్డీ పథకం. ఉద్యోగ కల్పన, అమలు చేశారని త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెల్సుకున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న సునీల్‌కుమార్ పేర్కొన్నారు. చేసిన పనులు చెప్పి ఇంకా ప్రజల నుంచి సమస్యలపై తెల్సుకుని వాటి అమలుకు చర్యలు తీసుకోవడమే "సుపరిపాలనకు సంవత్సరం" కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, మందపాటి లింగారెడ్డి ఉపసర్పంచ్ ప్రభాకర్‌యాదవ్, నెల్లటూరు చిరంజీవి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సుప్రజ, దువ్వూరు వినయ్‌రెడ్డి, మునిశేఖర్, ప్రవీణ్‌రెడ్డి, మేకల కుమార్, త్రివిక్రమ్, భాస్కర్, అనిల్, వేణుగోపాల్‌రెడ్డి, పట్టాభిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెదనపర్తి భాస్కర్‌రెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, మూగ శంక రయ్య, వెంకటకృష్ణయ్య, వివిద శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం తనకు రెండు కళ్ళు

## - ఎమ్మెల్యే పులివర్తి నాని..

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కలసి బుధవారం ఈ కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మంగళంలో ప్రారంభించారు. ముందుగా మంగళంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుమల నగర్ పంచాయతీ తుడా క్వార్టర్స్ నందు 27 లక్షల రూపాయలతో నూతనంగా వేసిన సి సి రోడ్డును ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలు చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేసే గత పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న తేడాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఏడాది పాలనలోని ప్రజలకు మార్పు చూపించామన్నారు. చంద్ర బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో అన్నిటిని అమలు చేస్తామన్నారు.



# సుపరి పాలనలో తొలి అడుగు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మండలంలోని చిన్నసిం గమలలో వీరభద్ర స్వామినీ దర్శించుకుని సింగ మల పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాల నలో తొలిఅడుగు 4.1 పేరిట అన్ని నియోజకవర్గం ప్రతి గడపాకు వెళ్లి. కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలనలో ఏంచేశారో సంక్షేమ పథకాలతో ఎటువంటి సుపరిపాలన అందజేశారో, రాబోయే రోజుల్లో ఏమి చేయబోతున్నారో ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో ఎలా గాడిలో పెట్టామో, నియోజకవర్గాలు, గ్రామాల అభివృద్ధికి సర్కార్ ఎలా కృషి చేసిందో కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు అంకయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మున్రాజ నాయుడు. దేశం నేతలు కన్నలి ప్రతాప్ రెడ్డి. గాలి చలపతి నాయుడు. రాష్ట్ర కార్యదర్శులు ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు, పార్టీ పెద్దలు, క్లస్టర్ ఇంచార్జిలు ,క్లస్టర్ కోకన్వీనర్లు ,యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇంచార్జిలు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు ,అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుప రిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధ వారం మండలంలోని ముసిలి పేడు గ్రామంలో గ్రామ నాయకులు మండల పార్టీ నాయకులు ఇం టింటికి వెళ్లి ఈ సంవత్సరకాలంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి జరిగిందో కరపత్రం రూపంలో అందజేస్తూ ప్రజలకు వివరించి చైతన్య పరిచిన గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం తెదేపా అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, పేరం ధనంజయ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి మండలంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెంగళూరు - చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే బ్రిడ్జి పనులు చేస్తూ కిందిపడి వ్యక్తి మృతి

**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి పంచాయతీ మొగిలివారి పల్లి సమీపం లో బెంగాల్ రాష్ట్రం సతీష్ నగర్ కు చెందిన దయాల్ మండల్ కొడుకు ఆశిష్ మండే(31) తన గ్రామస్తులతో కలిసి బంగారు పాళ్యం మొగిలి వారి పల్లి సమీపంలో బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే రోడ్డులో మొగలివారిపల్లి వద్ద బ్రిడ్జి పైన సెంట్రింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు ఆశిష్ మండల్ అను అతను మంగళ వారం ఉదయం 9:30 గంటలకు బ్రిడ్జిపై నుండి కింద పడిపోయాడు. అతనికి ప్రథమ శక్తి చేసుకుని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడి నుండి తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకొని వెళ్ళినారు. అతను బుధవారం ఉదయం 8.00 గంట లకు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. ఈ కేసును బంగారు పాల్యం ఏఎస్ఐ మల్లప్ప నాయుడు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.



# సుపరిపాలనలో తొలి అడుగు

## - ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగును బుధవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ఒకటవ వార్డు, ఎం.అగ్రహారంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముందుగా దొడ్డి పల్లెలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఆవిష్కరించిన ఎంపీ.., ఎమ్మెల్యే యం.అగ్రహారంలో సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటిం టికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు ఘన స్వాగతం పలికిన యం.అగ్రహారం తెలుగు తమ్ముళ్లు, ఆ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వం అంది స్తున్న సుపరి పాలన పై సంతృప్తితో పాటు హర్షం వ్యక్తం చేసిన యం. అగ్రహారం ప్రజానీకం, ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా యం. అగ్రహారంలోని ప్రతి గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగు కరప త్రాలను ప్రజలకందిస్తూ.. ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ, కూట మి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజానికానికి వివరించిన ఎంపీ, ఎమ్మెల్యే,కేంద్ర ప్రభుత్వం సహకారంతో..రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథం వైపు పయనిస్తుందన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, అర్హులైన ప్రతి ఒక్కరికీ.. సూపర్ సిక్స్ పథకాలను చేరువచేస్తున్నాం... పేదలు లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం,మనది మాటలు ప్రభుత్వం కాదు...చేతుల ప్రభుత్వం,అభివృద్ధి, సంక్షేమమే పరమా వధిగా పనిచేస్తున్నామన్న ఎంపీ, ఎమ్మెల్యే ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్య క్షుడు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నగర కార్పొరేషన్ మేయర్ కుమారి అముద, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, టీడీపీ సీనియర్ నేత కాజూరు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :**భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ వారిని సభలో ఆత్మీయంగా అభినందించారు. విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక జరిగిన సభలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు , జిల్లా అధ్యక్షులు మరియు బిజెపి నాయకులతో కలిసి కోలా ఆనంద్ పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, రాష్ట్రాభివృద్ధి కోసం తమవంతు కృషి చేసి విజయవంతం కావాలని కోలా ఆనంద్ ఆకాంక్షించారు.



# ఎస్పీఎంవీవీలో ముగిసిన "జీవన నైపుణ్యాల" వర్క్‌షాప్...


**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పీఎం ఉష సహకారంతో 'జీవన నైపుణ్యాలపై' గత మూడు రోజులగా బోధన సిబ్బందికి జరుగుతున్న శిక్షణా కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎనిమిదో తరగతి నుంచి స్కూలు విద్యార్థుల పాఠ్యాంశాలలో జీవన నైపుణ్యాల గురించి పొందుపరచడం జరిగిందన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చేరే విద్యార్థులకు జీవన నైపుణ్యాల మీద మూడు రోజులు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనివలన విద్యార్థులలో పరిపూర్ణమైనటువంటి అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్షణ అందించడంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. లైఫ్ స్కిల్స్ వలన వారు వారి వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే పరిస్థితులని సమర్థవంతంగా ఎదుర్కోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు మెంటార్ మెంటి వ్యవస్థను బలోపేతం చేసి మెంటీస్ యొక్క పరిపూర్ణ అభివృద్ధికి దోహదపడాలి అని తెలిపారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ సంజీవ్ కుమార్, నిమ్హాన్స్, బెంగళూరు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినటువంటి



ఉపాధ్యాయులు మొదట మొదటగా ఈ నైపుణ్యాలను వారి జీవితంలో మొదటగా ఈ నైపుణ్యాలను వారి జీవితంలో అప్లై చేసుకుని విద్యార్థులకు కూడా అలాంటి నైపుణ్యాన్ని బోధించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పిఎం ఉష, ప్రొఫెసర్ సి.వాణి మాట్లాడుతూ ఈ జీవన నైపుణ్యాలు విద్యార్థులలో పెంపొందించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు అన్నారు. తర్వాత కార్యక్రమం కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్.ఉష మాట్లాడుతూ జీవన నై శిక్షణ పొందడం ద్వారా నెలలో దృఢత్వం పెంపొందుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం జూన్ 30వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు జరిగింది. ఇందులో 35 మంది ఫ్యాకల్టీలు జీవన నైపుణ్యాలలో శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శిరీష,డాక్టర్ వజిహాబాను,తదితర ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# శ్రీ లఘు వైష్ణవి దేవిగా అమ్మవారు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్లలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో 7వ రోజు శ్రీ లఘు వైష్ణవి అలంకారంలో దర్శనమిచ్చింది. అమ్మ వారిని దర్శించుకున్న వారికి భయ నివారణ, రక్షణ విజయం, భూ గృహ సమస్య పరిష్కా రం జరుగును. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకం చేస్తారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థ ప్రసా దాలు భక్తులకు అందజేశారు. ఉభయదారు లుగా పుంగనూరుకు చెందిన రామస్వామి రెడ్డి ధర్మపత్ని మాధవిలు ఉభయ దారులుగా వ్యవహరించారు.



# పలమనేరులో ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి 66వ జన్మదిన వేడుకలు



**పలమనేరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని వి.కోట మండలం కొంగాటం పంచాయతీలోని పడిగల కుప్పం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని ప్రారంభించిన పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఆయన వివరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా వ్యక్తిగత, గ్రామ సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. అందులో ముఖ్యంగా తాగునీరు, డ్రైన్లు, రేషన్ తదితర అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి. సమస్యలను వెంటనే పరిష్కరించి తన దృష్టికి రెండు రోజుల్లో తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంతకుముందు కార్యక్రమానికి హాజరైన ఆయనకు మండల నాయకులతోపాటు గ్రామస్తులు ఘన స్వాగతం తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీ దగ్గు మళ్ల ప్రసాదరావు, చూడ చైర్ పర్సన్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, జిల్లా పార్టీ అధ్యక్షులు సి.ఆర్ రాజన్, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, రాంబాబు, చౌడప్ప,చంద్రశేఖర్,ధీరజ్, శబరీష్, మురుగేష్, సతీషు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం గౌడు, బి ఆర్ సి కుమార్, దీపికా కృష్ణమూర్తి, కుట్టి,రూపేష్, కిరణ్, భాస్కర్ యాదవ్, శ్రీధర్, నాగరాజ్, గిరి, లోకేష్, చాన్ భాష,ఖాజా, మురళీకృష్ణ, సుబ్బ నాగయ్య, వెంకటరమణ, సెల్వరాజ్, గణేష్, నాగరాజు రెడ్డి,మైనార్టీ నాయకులు రూహుల్లా, ఉమర్, జనసేన నాయకులు దిలీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# కుప్పం చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు ఘన స్వాగతం

**– సీఎంకు స్వాగతం పలికిన జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు**

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రెండురోజుల పాటు కుప్పం నియోజక వర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన.కుప్పంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం.శాంతిపురం మండలం తుంశి వద్ద ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి.స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు.మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ప్రారంభించిన సీఎం. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి ,రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర పూర్తైన హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ,రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి.తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి.గోకులం షెడ్లు రూ. 7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి.1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు అందజేత.3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ. 21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు.వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ.కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించిన ముఖ్యమంత్రి. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా అవతరించనున్న కుప్పం.కామన్ ట్రీట్ మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం.పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్సులు ప్రారంభించిన సీఎం. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ.దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు అందనున్న సౌర విద్యుత్ .కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్టును ప్రారంభించిన సీఎం.1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.400 మంది డ్వాక్రా మహిళలకు ఇ- సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# బడికి దారి చూపితే పంపుతాం... దారి సమస్యతో విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

**– పిల్లలను బడికి పంపని తల్లిదండ్రులు**

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బడికి దారి చూపితేనే పిల్లలను బడికి పంపుతామని లేకపోతే బడికి పంపే ఆలోచన లేదని విద్యార్థులు తల్లిదండ్రులు తేల్చి చెప్పారు. బుధవారం కూడా బండకింద పల్లె పాఠశాలకు విద్యార్థులు ఒక్కరు కూడా హాజరు కాలేదు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినా ఖాతారు చేయలేదు. అలాగే ఈ విషయాన్ని కొందరు విద్యార్థులు తల్లిదండ్రులు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బండకింద పల్లి పాఠశాలలో 54 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. వీరిలో 40 మందికి నేషనల్ హైవే రోడ్డు దాటుకొని రావాల్సి ఉంటుందన్నారు. బడికి దారి లేకపోవడంతో 40 మంది విద్యార్థులు బడి నిలిపివేశారని తెలిపారు. వీరికి మద్దతుగా మిగిలిన 14 మంది విద్యార్థులు కూడా బడికి హాజరు కాలేదని చెప్పారు.
బడికి విద్యార్థులు పంపేందుకు తాత్కాలికంగా దారి ఏర్పాటు చేస్తామని నేషనల్ హైవే వారు చెప్పిన తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. శాశ్వతంగా బడికి దారి చూపితేనే బడికి పిల్లలను పంపుతామని చెప్పడంతో చల్లా రామచంద్రారెడ్డి నేషనల్ హైవే సూపర్వైజర్ తో మాట్లాడి 150 మీటర్ల దూరం వేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని సూచించారు. దీనికి నేషనల్ హైవే అధికారులు రోడ్డు వేసేందుకు అంగీకరించారు. అయితే విద్యార్థులు గురువారం కూడా పాఠశాలకు వస్తారో లేదో వేచి చూడాల్సిందే.




# ఇంటింటికి వెళ్లి సంక్షేమం -అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం విజయపురం మండలంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విజయపురం మండలం పన్నూరు గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి సంక్షేమం -అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నా కుమార్తె మరణంపై న్యాయం జరిగేంత వరకు న్యాయ పోరాటం చేస్తా : టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ షణ్ముగం

- **అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లడానికైనా సిద్ధమే...**
- **అపోలో యాజమాన్యం నుండి ప్రభుత్వాసుపత్రికి విముక్తి కల్పించండి...**
- **రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపోలో విషయంలో చొరవ తీసుకోవాలి...**
- **పేదలకు నాణ్యమైన వైద్యం అందించని అపోలో ఎందుకు...**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** తన బిడ్డ తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి శ్రీ దుర్గ మృతికి ప్రధాన కారకులైన చిత్తూరు జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని అపోలో వైద్యంతో పాటు, వైద్యుల పై ప్రభుత్వం నికచ్చితంగా విచారణ జరిపి న్యాయం జరిగేంత వరకు తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని చిత్తూర్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం పేర్కొన్నారు. బుధవారం స్థానిక పాత్రికేయుల భవనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో షణ్ముగం మాట్లాడుతూ తన బిడ్డ తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ మహిళా కార్యదర్శి శ్రీ దుర్గా ప్రమాదంతో మృతి చెందలేదని కేవలం అపోలో వైద్యం, అపోలో ఆధ్వర్యంలో వైద్యం నిర్వహించిన అపోలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని దీనిపై నిక్కచ్చితమైన విచారణ జరిపి న్యాయం జరిగేంత వరకు తన పోరాటం ఆగదని అన్నారు. తన కుమార్తె మరణాన్ని కారణమైన వారిపై చర్యలు తీసుకోకపోతే అత్యున్నత



న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా వెళతానని హెచ్చరికలు జారీ చేశారు. న్యాయం తన వైపు ఉందని అన్యాయానికి ఎవరు మద్దతు తెలపరు అని ఇది అపోలో యాజమాన్యం గ్రహించాలన్నారు. తన బిడ్డ మృతికి,అపోలో వైద్యుల నిర్లక్ష్యంపై అపోలో యాజమాన్యం ద్వారా జిల్లా ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలపై రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్పర్ట్ కమిటీని నియమించడం జరిగిందని ఆ కమిటీ న్యాయబద్ధంగా నిజమైన నివేదిక ద్వారా కచ్చితంగా ఇవ్వవలసిన నివేదికను సమగ్రంగా ప్రభుత్వానికి ఇవ్వలేదని ఆరోపించారు. ఎక్స్పర్ట్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చూస్తే హాస్యాస్పదంగా ఉండటమే కాకుండా అపోలో వైద్య సేవలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ప్రజలకు మరింత ఆగ్రహం తెప్పించే విధంగా ఉందన్నారు. వారి నివేదిక కట్ట విరగకూడదు పాము చావకూడదు అన్న రీతిలో ఎవరికి న్యాయమైన అన్యాయమైన జరగకూడదు అని భావనతో ఎలాంటి నిర్ణయం లేని నివేదిక ఇచ్చినట్లు కనిపిస్తోందని అన్నారు. ఎక్స్పర్ట్ కమిటీ ఇచ్చిన నివేదికపై తాను హైకోర్టు ఆశ్రయించడం జరిగిందని అందులో తాను 17 మందిని చేర్చి రిప్పిటేషన్ వేయడం జరిగిందన్నారు తన అభ్యర్థనను స్వీకరించిన జస్టిస్ కిరణ్మయి ప్రభుత్వానికి నోటీసు జారీ చేసి 15 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయమని తెలియజేసి ఉన్నారని తెలిపారు. తన కుమార్తె మరణంపై అపోలో వైద్యుల నిర్లక్ష్యం ప్రత్యక్షంగా కనిపిస్తున్న కార్పొరేట్ ఆసుపత్రిని కాపాడేందుకు కొంతమంది రాజకీయ పెద్దలు కూడా పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. అలాగే తన కుమార్తెకు వైద్యం అందించిన వైద్యురాలు సౌమ్య అనుభవ రహిత్యం కారణంగా మరణించి ఉండవచ్చు అని ఎక్స్పర్ట్ కమిటీ నివేదికలో తెలియజేశారని అయితే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం లేదు అని ఎలా చెబుతారని ఆయన ప్రశ్నించారు. దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎక్స్పర్ట్ కమిటీగా కనిపించడం లేదని ఇది అపోలో యాజమాన్యం మేనేజ్మెంట్ కమిటీ అని అంటున్నానని అన్నారు. కేవలం వైద్యం ద్వారా ప్రజలనుదోచుకోవడం కోసమే నడుస్తున్న అపోలో యాజమాన్యంపై ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ చూపాలని వేడుకున్నారు. అపోలో యాజమాన్యం పైన రాజకీయ పార్టీలకు అతీతంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోలేని పక్షంలో తాను గల్లి నుండి ఢిల్లీ వరకు వెళ్లి తన బిడ్డ మరణంపై న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా మరోసారి షణ్ముగం పేర్కొన్నారు.



## శనీశ్వర స్వామి తైలాభిషేకానికి విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు చెరుకూరి కృష్ణమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్, విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్, ఊరందూరు శ్రీ శనీశ్వర స్వామి తైలాభిషేకం నిమిత్తం 1,09,500 చెక్కును దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి బాపిరెడ్డికి అందజేశారు. చెరుకూరి కృష్ణమూర్తి దంపతులకు శ్రీ స్వామి అమ్మవారి దర్శనం ఆశీర్వచనం దేవస్థానం తరపున ఏర్పాటు చేశారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తిరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ మాసోత్స వాల కార్యక్రమం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ హేమశ్రీ గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో దోమల గురించి దోమల వల్ల వచ్చే విష జ్వరాల గురించి పిల్లలకు క్లుప్తంగా వివరించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంగల్ రాజు, సిహెచ్ఓ రాజేశ్వరి, పిహెచ్ ఎన్ గౌరీ, హెల్త్ సూపర్వైజర్ త్యాగు, చంద్రవల్లి, హెల్త్ అసిస్టెంట్ అంబరీష్ రాజు, రామ మోహన్, ఎం.ఎల్ హెచ్ జ్యోతి, ఏఎన్ఎం సుగుణ, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళ పల్లిలో టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ఒక సంవత్సర కాల పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, పెంచిన పెన్షన్లు, దీపం పథకం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, అన్నా క్యాంటీన్‌ల పునరుద్ధరణ, అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విద్యుత్, గుంతలు లేని రోడ్లు వంటి కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు, సర్పంచ్ శశికళ ఆనందరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు చెంగల్వన్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోమతెరలను విధిగా వాడాలి-వైద్యాధికారి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డెంగీ నివారణకు దోమతెరలు విధిగా వాడాలని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె చంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పచ్చికాపలం ఆరోగ్య ఉప కేంద్రం, వెదురు కుప్పం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డెంగీమాస వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పట్టు బాలకృష్ణరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వెంకటగిరి నూతన తహశీల్దార్‌గా ఎస్.వి నరసింహులు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి నూతన తహశిల్దా రుగా ఎస్.వి నరసింహులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా సూళ్లూరుపేట నుండి వెంకటగిరి వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహశిల్దార్ వెంకటగిరి శక్తీ స్వరూపిణి శ్రీ అమ్మవారి పోలేరమ్మని దర్శించుకున్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంకి అనేక సమస్యలపై వచ్చే వారికీ పరిష్కారం చూపుతానని తెలిపారు.

## జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బిజెపి మహిళా నిషిధ రాజు



**నగరి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పేరు ప్రకటించిన వేదిక పైన జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నగరి నియోజవర్గం బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు యం. నిషిధ రాజుని ఎన్నుకున్నారు. నిషిధ రాజు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షులు వానతి శ్రీనివాసన్, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పదవికి రావడానికి సహకరించిన బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ నా వంతు ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలపడం జరిగింది.

## గుండాలమ్మను దర్శించుకున్న ఏపీ బీసీ వెల్ఫేర్ మహిళ ప్రధాన కార్యదర్శి హేమావతి

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎన్ హేమావతి కుటుంబ సమేతంగా బుధవారం నగరంలోని స్థానిక అశోక్‌పురంలో వెలసిన గుండాలమ్మ జాతరలో భాగంగా గంగమ్మ వారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన ఆమెకు జాతర ప్రధాన నిర్వహకులు, మాజీ వ్యాయామ ఉపాధ్యాయులు మురుగేషన్ స్వాగతం పలికి అమ్మవారి దర్శనాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అయిన హేమా కు గుండాలమ్మ వారి విశేష కథలు ఆమె యొక్క పవిత్రతను తెలియజేశారు. అలాగే ప్రతి ఏడాది జూలై మాసంలో నిర్వహించే గుండాలమ్మ జాతర జిల్లా నలుమూలల ప్రసిద్ధిగాంచిందని కూడా తెలిపారు. అమ్మవారిని బుధ వారం చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్, అలాగే చిత్తూరు మాజీ శాసనసభ్యులు సీకే బాబు సతీమణి శ్రీ షిరిడి విశ్వ సాయి బాబా ట్రస్ట్ చైర్పర్సన్ సి కె లావణ్య బాబు కూడా దర్శించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మవారి దర్శన భాగ్యం కల్పించినందుకు హేమావతి ఆలయ నిర్వాహకులు మొరిగేషన్, శివ, విజయ, చిట్టిబాబు రాధిక, ఓంకార్, దాము, రవినాయుడు, నంద, రాజశేఖర్, మనోహర్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.





## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

### – రూ.75 వేల నగదు, రెండు మొబైలు ఫోన్లు స్వాధీనం

**నగరి, మేజర్‌న్యూస్:** ఎస్పీ మణికంఠ ఛందోలు ఆదేశాల మేరకు, నగరి డిఎస్పీ సయ్యద్. మహమ్మద్ అజీజ్ ఆధ్వర్యంలో సబ్–డివిజన్ పరిధిలో జరిగిన దొంగతనాల పైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. నగరి పట్టణం లోని మండపం వద్ద, నగరి కోర్టులో లాయర్‌గా వున్న లోకేష్ యొక్క ఆఫీసులో జూన్ నెల 8 వ తేదీ అర్ధరాత్రి, ఎవరో గుర్తు తెలియని దొంగలు ఒక లక్ష రూపాయల నగదు, రెండు మొబైలు ఫోన్‌లు దొంగతనం చేసినట్లు ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు పైన కేసు నమోదు చేయడమైనది. దర్యాప్తులో భాగంగా, నగరి ఎస్ఐ యన్. విక్రమ్ రాబడిన సమాచారం మేరకు, ఓం శక్తి గుడి వద్ద అనుమానంగా తిరుగుతున్న ధరన్ సాయి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతనిని విచారించగా, ఈ నేరాన్ని చెరినట్లుగా నిర్ధారించి అతని వద్ద నుండి దొంగతనం చేసిన దానిలో 75 వేల రూపాయలు నగదు, 40 వేల రూపాయల విలువ చేసే రెండు మొబైలు ఫోన్‌లను స్వాధీనం చేసుకొని అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపడం జరిగింది. అతని పై గతం లో తిరుత్తణి లో దొంగతనం కేసులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ కేసులో ప్రతిభ కనపరచిన యస్. ఐ విజయ నాయక్, సిబ్బంది లోకనాథం, గోపి, సత్య, గజేంద్ర, అశోక్, రమేష్ లను అభినందించడమైనది.

## వైభవంగా ద్రౌపతి సమేత ధర్మరాజుల కళ్యాణోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయం శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక తిరునాళ్లు భాగంగా ఐదవరోజు సాయంత్రం ద్రౌపదీ సమేత శ్రీధర్మరాజులు స్వామి కల్యాణోత్సవాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పౌరోహితులు అధికారుల భక్తుల నడుమ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు ఏ.ఈఓ హేమామాల్ని,సూపర్డెంట్ రవి, ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి, అనుబంధం ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య, దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అమరనాథ రెడ్డి జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని గోకుల్ సర్కిల్ నందు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో తమ కార్యకర్తలతో బుధవారంఘనంగా నిర్వహించారు గోకుల్ సర్కిల్ నందు బాణసంచా కాల్సి కేక్ కట్ చేసి ప్రజలకుఅన్నదాన చేశారుఈ సందర్భంగా మధుసూదన్ రాయల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా పుంగునూరు నియోజక వర్గ ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండె చప్పుడుగా ఉంటూ నక్క బండ లో పేద ప్రజలకు అప్పట్లో ఇళ్ల పట్టాలను అందించిన వ్యక్తి నియోజకవర్గఅభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన అమరన్న అన్నారు శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో మా అన్న అమర్నాథ్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించి ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుకుంటున్నా అన్నారు ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు నూరుల్లా అనిల్ రాయల్ జగదీష్ సయ్యద్ నూర్షా పర్వేజ్ అఫ్రాజ్ ముభారక్ అల్తాఫ్ గంగాధర సిద్దన్న శ్రీనివాసులు మజ్జు అప్సర్ జగదీష్ ఫర్వీన్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంలో స్టేట్ ర్యాంక్ రావడం శుభసూచకం

### – మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఐవిఆర్ఎస్ ద్వారా పారిశుద్ధ్యంపై ప్రభుత్వం సేకరించిన ప్రజాభిప్రాయంలో కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రం లో 15వ స్థానంలోపూ రావడం శుభసూచకమని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఏర్పడిన అనతి కాలంలోనే పారిశుద్ధ్యంలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో 15వ స్థానంలోపు మూడు సచివాలయాలు కుప్పం మున్సిపాలిటీ పరిధిలోనివి రావడం పట్ల రాష్ట్ర అధికారులు అభినందించినట్లు ఆయన చెప్పారు. మున్సిపాలిటీ ఏర్పడిన ఆనతి కాలంలోనే అవార్డు రావడం పట్ల పారిశుద్ధ్య కార్మికులను,మెస్త్రీలును కమిషనర్ అభినందించారు.కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కడ పీడి వికాస్ మరమ్మత్‌కి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కౌన్సిలర్లకు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు,కుప్పం ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా కుప్పం మున్సిపాలిటీ పారిశుద్ధ్యంలో ప్రజల సహకారంతో ఒక్కొక్క అడుగు ఇంకా ముందుకు పోయి రాష్ట్రంలో మొదటి ర్యాంకు తెచ్చుకునేందుకు కృషి చేస్తూ ప్రయత్నిస్తున్నట్లు ఆయన వివరించారు.





## వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మల్లం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తాడేపల్లి వైసిపి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి నిర్వహించిన రాష్ట్ర స్థాయి పార్టీ యువజన విభాగం సమావేశంలో తిరుపతి నుంచి వైసిపి రాష్ట్ర నాయకులు మల్లం రవికుమార్ రెడ్డి తో పాటు మరికొందరు యువజన నాయకులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అధికార పార్టీ కి వినిపించే విధంగా ముందుకు వెళ్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీకి యువత, విద్యార్థి విభాగాలే కీలకమని పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని అధినేత మార్గదర్శనం చేశారని మల్లం రవికుమార్ రెడ్డి తెలిపారు.

## ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకు రండి.. ఆర్డిఓ

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట డివిజన్ పరిధిలో ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు తీసుకుని రావాలని సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు డివిజన్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ చైర్మన్ ఇ.కిరణ్మయి, తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ లోని 9 మండలాలలోని ఎస్సీ ఎస్టీలకు కుల వివక్షత, అంటరానితనం, బానిస తత్వం, రెవెన్యూ సమస్యలు, ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని, గతంలో జరిగిన సమావేశంలో వచ్చిన పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. పై కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ పార్వతయ్య,డీఎస్పీ చెంచుబాబు, 9 మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల మెంబర్లు నల్లజామ్ రాము, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బి కోలా విశాలాక్షి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న తేజో భారత్ ఫౌండేషన్ చైర్మన్ కోలా విశాలాక్షి. బుధవారం రేణిగుంట ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలా విశాలాక్షి మాట్లాడుతూ బాలికలకు రుతు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి సూచించారు. బాలికలకు సానిటరీ నాఫికిన్స్, పిల్లలు బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రచురించిన బుక్స్ అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పి.డి వాసంతి నోడల్ ఆఫీసర్ ఈఓ సబీరన్ సూపర్వైజర్స్ హేమావతి, అనంతలక్ష్మి , అనిత వాణి, భారతి తేజో భారత్ సంస్థ సెక్రటరీలక్ష్మీ ప్రియ పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బండారుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి గురవారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి గత సంవత్సరం రోజుల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయో వాటిని వివరిస్తూ మరి వారికి కావలసినటువంటి కార్యక్రమాల్ని పై టిడిపి యాప్ నందు నోట్ చేసుకుని కరపత్రాన్ని పంపిణీ చేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం కాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపుదల చదువుకునే పిల్లలకు తల్లికి వందనం దీపం 2 పథకం ద్వారా మహిళలకు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇచ్చే కార్యక్రమం నిరుద్యోగ యువతకు డీఎస్సీ 16,3 94 పోస్టులు విడుదల గురించి అన్నదాత సుఖీభవ రైతాంగానికి అందజేసే పెట్టుబడి కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడి తీసుకొచ్చిన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ అదేవిధంగా వారికి కావలసినటువంటి అవసరాలను తెలుసుకొని పై టిడిపి యాప్ నందు అప్లోడ్ చేయడం జరిగింది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఈ సంవత్సర కాలంలో లబ్ది పొందిన లబ్దిదారుల ద్వారానే ఏ ఏ పథకాలు వచ్చాయో తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు శివశంకర్ రెడ్డి పార్టీ నాయకులు నివేదిక వర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి.యూనిట్ ఇంచార్జ్ మునయ్య. విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి. నాదమునిశెట్టి మురళి యాదవ్. శంకర్ రెడ్డి ధనంజయులు. గురవయ్య యాదవ్. మునికృష్ణ యాదవ్ బాలకృష్ణ, వెంకటేష్. శివ. తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో నిత్య అన్నదానం పరిశీలించిన ఆలయ ఈఓ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదానను ఆలయ ఈవో పెంచలకిషోర్ బుధవారం ఉదయం పరిశీలించారు.ఈమేరకు ఆయన భక్తులు ను అన్నదానం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులు అన్నదానం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎఈఓ ఎస్వీ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలలో స్పెషల్ డ్రైవ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో తిరుమల ట్రాఫిక్ పోలీసులు తిరుపతి ఆర్టీవో అధికారులు కలిసి జివిఎస్ టోల్గేట్ వద్ద మోటర్ వాహన నిబంధనలను పాటించని రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సుమారు 45 వాహనాలు తనిఖీ చేసి అందులో 22 వాహనాలకు 1,31 220 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు HSRP నిబంధనలకు లోబడి ఉండాలని రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ఈకార్యక్రమంలో మోటార్ వెహికల్ తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, మోహన్ కుమార్, వెంకటరమణ నాయక్ మరియు ట్రాఫిక్ సిఐ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు సీజ్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్ బస్సును ఎంవిఐ సుప్రియ బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బుధవారం వాహనాల తనిఖీ చేస్తుండగా కర్ణాటక కు చెందిన బస్సు నెంబర్ కే ఏ 53 బి 1847 ఎఫ్ సి పర్మిట్ లేకుండా పట్టణంలో ఒక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం స్కూల్ బస్ గావినియోగించుకుంటున్నదని అందువలన ఆ బస్సు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు అలాగే పట్టణంలోని పాఠశాల యాజమాన్యం తమ స్కూల్ బస్ లకు ఐదు సంవత్సరాల డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండిడ్రైవింగ్ అనుభవం ఉన్న వారిని డ్రైవర్ గా ఉంచుకోవాలన్నారు. బస్సులకు పర్మిట్ లైసెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని వేగంగా బస్సు నడపరాదని గత రెండు రోజులుగా పట్టణంలో స్కూల్ బస్సు లవలనయాక్సిడెంట్లుజరుగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా రోడ్డు క్రాసింగ్ చేయించాలని కోరారు.

## 10న కాణిపాకం మణికంటేశ్వర ఆలయంలో శాకాంబరీ అలంకరణ

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ ఆలయమైన మరగదంబిక సమేత శ్రీ మణికంటేశ్వర ఆలయంలో మరగదంబిక , దుర్గ దేవి అమ్మవార్లకు ఈనెల 10 వతేది గురువారం ఆషాడ పూర్ణమి పర్వదినం సందర్భంగా వివిధరకాల కూరగాయ లతో, వివిధ రకాల పండ్లుతో శకాంబరి అలంకరణ భక్తులకు దర్శనం భాగ్యం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా భక్తులు 9 వతేది బుధవారం వివిధరకాల కూరగాయలు, వివిధరకాల పండ్లు సమర్పించాలని ఆలయ ఈవో కోరారు. పలువురు భక్తులు అమ్మవార్ల దర్శనంచేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఈవో కోరారు.



## బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎస్.ముని సుబ్రహ్మణ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎస్.ముని సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. మంగళవారం విజయవాడలో ముని సుబ్రహ్మణ్యంను జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ప్రకటించడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మునిసుబ్రహ్మణ్యం బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగాను,బిజెపి నిర్వహించే వివిధ కార్యక్రమాలకు జోనల్ ఇన్చార్జిగా, తిరుపతి-చిత్తూరు పార్లమెంటు కన్వీనర్ గా అలాగే సత్యవేడు అసెంబ్లీ కన్వీనర్గా కూడా పనిచేశారు.రాష్ట్రంలో 40 మంది ప్రముఖులకు బిజెపి జాతీయ కౌన్సిల్లో స్థానాలు దక్కాయి.వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షురాలు పురందరేశ్వరి,అలాగే భూపతి రాజు శ్రీనివాస వర్మ,సీఎం రమేష్,పాక వెంకట సత్యనారాయణ, సత్య కుమార్ యాదవ్, పి.విష్ణు కుమార్‌రాజు, జివిఎల్. నరసింహారావు, సోమువీర్రాజు ఉన్నారు. తిరుపతి జిల్లా నుంచి ఎస్. ముని సుబ్రహ్మణ్యంతో పాటు, ఎస్. దయాకర్ రెడ్డికి కూడా స్థానం దక్కింది.

## శ్రీకాళహస్తి అభివృద్ధి, బొజ్జల సుధీర్‌రెడ్డితోనే సాధ్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తనే సాధ్యమని తెలుగుదేశం నాయకులు కంట రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ పార్టీ అధ్యక్షులు గెడిపూడి విజయకుమార్ సూచనలతో క్లస్టర్ ఇంచార్జ్ కంట రమేష్ ప్రోత్సాహంతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని మరియు ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలను ఇంటింటికి వెళ్లారు, పాల్గొన్నవారు , యూనిట్ ఇన్చార్జి, అర్ముగం, 34 వార్డ్ ఇంచార్జ్ శివారెడ్డి, ముని రాజా, జగన్, మహేష్, వెంకటరమణ, పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధ్యత బాలుడికి ఆర్థిక సాయం



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థి షాహిద్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న ఘటన మంగళవారం చోసు చేసుకున్న వివరాలిలాఉన్నాయి... చౌడేపల్లె గడ్డంవారిపల్లె రోడ్డులో గల జగనన్న కాలనీలో నివాసమున్న షాజహాన్, నౌహీరాలకుమారుడు షాహిద్ ఇటీవల పదోతరగతి 472 మార్కులు సాధించి పాసైయ్యాడు. 2024 డిసెంబర్లో ఇంటి వద్ద కబడ్డీ ఆడుతుండగా జారిపడడంతో కుడి చెయ్యికు గాయమైంది. తెలికగా అనుకొన్న అతడికి చేదు అనుభవం ఎదురైంది. నొప్పి అధికంగా కావడంతో పుంగనూరు, మదనపల్లె, తిరుపతి లో వైద్యసేలందించినా ఫలితంలేకపోవడంతో వైద్యుల సూచనల మేరకు బెంగళూరు కొలంబియా ఆసుపత్రికి వెళ్ళారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి బోన్ క్యాన్సర్‌గా నిర్ధారించారు. కార్పెంటర్‌గా కూలీ పనులు చేస్తున్న తండ్రి సుమారు రూ:2 లక్షలు పైగా ఖర్చుచేశారు. ప్రస్తుతం కీమోథెరఫి చేస్తున్నట్లు తెలిపారు. పేదరికంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అతడు వైఎస్ఆర్‌సీపీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.దామోదరరాజు దృష్టికి తీసుకెళ్ళారు. మాజీమంత్రి సహకారంతో మంజూరైన రూ:10 వేలు నగదును బాధితుడి తల్లితండ్రులకు అందజేశారు. ఇంకనూ ఆసుపత్రికి అయ్యే ఖర్చును ఎంపీ పివి. మిథున్‌రెడ్డి సహకారంతో పీఎం రిలీఫ్ ఫండ్‌తోపాటు తమ సహకారంతో చేయూతనిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దామోదరరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్తాఫ్ ఉన్నారు.

## నూతన విద్యా విధానంవల్ల ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

**తడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్య విధానం వల్ల మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం కార్యదర్శి వి నాగరాజు అన్నారు బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద తడ హరిజనవాడ, అక్కంపేట హరిజనవాడ లో ఉన్న పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎంపీడీవో కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఈ విద్యా విధానం గ్రామీణ పేద దళిత గిరిజన విద్యార్థులపై భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యా విధానంలో తీసుకువచ్చిన మార్పుల వల్ల విద్యా వ్యవస్థ పై ఒత్తిడి పెరుగుతుందని పిల్లల చదువులపై ఆసక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ నూతన విద్యా



విధానం వల్ల రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తిరుపతి జిల్లాలోని 532 పాఠశాలల్లో కొన్ని పాఠశాలలు చాలా తక్కువ మంది విద్యార్థులతో కొనసాగుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం సమన్వయ కమిటీ సభ్యులు సుంకర అల్లెయ్య , సిఐటియు మండల కార్యదర్శి కే లక్ష్మయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కుప్పంను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)




అభివృద్ధి. రూ.850కోట్లను కుప్పం విమా నాశ్రయానికి ఖర్చు చేయబోతున్నాం, విమానాశ్రయానికి భూములివ్వొద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. ఎయిర్ పోర్టుకు భూమి ఇచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తాం. అమరావతి రాజధానికి భూములిచ్చారు. రాజధాని రైతులకూ ప్యాకేజీ ఇచ్చాం. కుప్పంలో ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానెల్ ఉండాలి. ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు నేను మీ వెంట పడతాను. ఇళ్లపై రూఫ్ టాప్ ద్వారా మనమే సొంతగా విద్యుత్ తయారు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాం. సూర్యఘర్ పథకాన్ని పూర్తిగా వినియోగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి



ఉండదు.. కరెంటు ఛార్జీలు కట్టే పరిస్థితి ఉండదన్నారు. కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకోవచ్చు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలి. వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చు. కేంద్రప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్‌ప్యానెళ్లు బిగిస్తాం. కుప్పం రైల్వేస్టేషన్ ఆధునీకరిస్తాం, చెన్నైకి, బెంగళూరుకు వెళ్లే వారికి మరింత సౌకర్యంగా ఉంటుంది. పలమనేరు నుంచి కృష్ణగిరి రహదారికి 4 లేన్ల రహదారి వేస్తున్నాం. కుప్పం నుంచి హొసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తాం. కృష్ణగిరి, బెంగళూరు, కోలార్, చెన్నైలకూ మధ్య కేంద్రంగా కుప్పం మారుతుంది. బ్రహ్మాండమైన అభివృద్ధి కుప్పంలో జరగబోతోంది. కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఓ అద్భుతమైన ప్రణాళిక తయారు చేశాం. కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50కోట్ల నిధులు మంజూరు చేశాం. నియోజకవర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళిక చేస్తున్నాం. కుప్పంలో గోకులం షెడ్లు కూడా పెద్ద ఎత్తున కట్టించాం. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ ఆవులను ఇచ్చాం. అదే ఇప్పుడు ప్రతి ఇంటికీ ఆదాయాన్ని సమకూరుస్తోంది. వచ్చే రోజుల్లో కుప్పంలో 10లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతుంది. 130 ఇ- ఆటోలతో చెత్త సేకరణ చేస్తున్నాం. ఎలక్ట్రిక్ ఆటోలతో తడిచెత్త, పొడిచెత్త సేకరిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం మారింది. పర్యాటక కేంద్రంగానూ కుప్పాన్ని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేస్తున్నాం. హార్టీ కల్చర్ హబ్ రాయలసీమ అయితే దానికి దిక్సూచిగా కుప్పం మారుతుంది. వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కుప్పం యువతకు ఉపాధి, కల్పిస్తున్నాం. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలి. కుప్పంలో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నాం. బిల్ గేట్స్ ఫౌండేషన్ - టాటాతో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నాం. కుప్పం నియోజకవర్గం కోసం జననాయకుడు పోర్టల్ ద్వారా నియోజకవర్గంలో సమస్యలు, అర్జీలకు పరిష్కారం చేస్తాం. 10,393 మంది బంగారు కుటుంబాలు కుప్పంలో ఉన్నాయి. వీరందరికీ మార్గదర్శులను అనుసంధానం చేస్తాం. కుప్పంలో 400 మంది డ్వాక్రా మహిళలకు ఇ-సైకిళ్లను అందిస్తున్నాం. ఎక్కువ శ్రమ లేకుండా సైకిల్ తొక్కవచ్చు.. వ్యాయామం కోసం కూడా సైకిల్ తొక్కాలి. అందుకే సైకిల్ ఈజ్ ది బెస్ట్, సైకిల్ తొక్కితే ఆరోగ్యం-ఆనందం, సైకిలే శాశ్వతం. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కింద ఔత్సాహికుల్ని ప్రోత్సహిస్తాం. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. 22ఏ భూముల్ని ఇష్టానుసారం అమ్మేశారు. రాష్ట్రంలో భూవివాదాలు లేకుండా, ఆక్రమణలు లేకుండా కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది. గతంలో క్వార్టర్ బాటిల్ తాగి నానా యాగీ చేశారు. అఘాయిత్యాలు చేశారు. రౌడీయిజం చేస్తే ఆటలు సాగనివ్వను. ప్రస్తుతం ఉన్నది సీబీఎన్-2014 కాదు..



సీబీఎన్-1995. 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాపై ఎప్పుడైనా నేరారోపణలు ఉన్నాయా..? ఇప్పుడు కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు. బాబాయిని చంపి.. నాపై నేరం మోపారు. కారు కింద వారి కార్యకర్తల్నే తొక్కించి.. కుక్కపిల్లలా రోడ్డు పక్కన పడేశారు. ఇప్పుడు వారి కార్యకర్త మరణానికి కారణం ప్రభుత్వమేనంటున్నారు. హత్యా రాజకీయాలు, శవరాజకీయాలు చేయను. నాకు తెలిసింది ప్రజాహిత రాజకీయాలు మాత్రమే. రాక్షసులపై యుద్ధం చేస్తున్నా.. అభివృద్ధి సంక్షేమ కోసం యజ్ఞం చేస్తున్నా.. యజ్ఞ ఫలితాలను ప్రజలకు అందిస్తాను. తప్పు చేసే వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందుతున్నాయి. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే పౌరసేవలు అందేలా వాట్సప్ గవర్నెన్సును రూపొందించాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమస్యకు పరిష్కారం లభించేలా కార్యాచరణ చేపడుతున్నాం. కులాలు మతాలు కాదు కావాల్సింది అభివృద్దే. తద్వారా నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నదే నా ఆకాంక్ష. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి.. అందుకే నెల రోజుల పాటు కార్యక్రమాన్ని చేపడుతున్నాం.

# హస్త కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**సాంప్రదాయంగా హస్త కళల కుటుంబం నుంచి వస్తున్న వారినీ ఇంకా ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్**

**వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ లక్ష్యంతో కళాకారులను ప్రోత్సోహించాలి**

**హస్త కళలు అంతరించి పోకూడదనేది ముఖ్యమంత్రి లక్ష్యం**

**ఏ.పి. హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** హస్త కళాకారులు మంచి జీవనోపాధి పెంపొందించుకోవాలంటే వారు తయారుచేసిన వస్తువులు యొక్క ఉత్పత్తి, లాభం, ప్రచారం చాలా అవసరమని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా డా.ఎస్. వెంకటేశ్వర్, ఎపి హ్యాండ్ క్రాఫ్ట్స్ చైర్మన్ డా.హరి ప్రసాద్‌తో కలసి డిఆర్‌డిఏ, డిఐసి, లేపాక్షి, శిల్పారామం, టూరిజం, నాబార్డ్, హ్యాండ్ లూమ్స్, ఖాదీ బోర్డ్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ల అధికారులతో, హస్త కళలు, హ్యాండ్ లూమ్స్ కళాకారులు, అసోసిఏషన్, సొసైటీల వారితో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో చుట్టుపక్కల గ్రామాలలోని చిన్న కుటుంబాలు నుంచి కూడా ఎంతోమంది హస్త, కళంకారీ కళల పైన ఆధారపడి తమ జీవనోపాధి చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో కలంకారి, హస్త కళలకు, మాధవ మాల, వెంకటగిరి చీరలకు, పాపానాయుడుపేట పూసల కళాకారులకు దేశవ్యాప్తంగా మంచి పేరు, గుర్తింపు రావడం జరిగిందని గర్వంగా ఉందన్నారు. హస్తకళలకు మంచి డిమాండ్ ఉందని అందువలన వీటికి అధిక ప్రాధాన్యత కల్పించవలసిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హస్త కళాకారులకు అండగా ఉంటుంది, వారి జీవనోపాధి పెంపొందించే దిశగా కృషి చేస్తుంది అని తెలిపారు. ఉత్పత్తి, లాభం, ప్రచారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కళాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. లేపాక్షి ఎంపోరియం అభివృద్ధి చేయడం, ప్రభుత్వ కార్యక్రమాలు నందు మన క్రాఫ్ట్ ప్రొడక్ట్స్ ఉండేలా చూడాలని తెలిపారు. మన జిల్లాలో ఉత్పత్తి చేసిన ఉత్పత్తులకు జియో టాకింగ్ చేయడం వలన ఆ ఉత్పత్తులను ఎవరు, ఎక్కడ తయారు చేస్తున్నారు వంటి విషయాలను తెలుసుకోవడం ద్వారా ఉత్పత్తుల యొక్క ప్రాధాన్యత, ఎగుమతి చేయడం తద్వారా ఆదాయం పెరుగుతుందన్నారు. హస్త కళాకారుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో హస్త కళాకారుల సంబంధించిన సమావేశం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాకారులను, కళలను కాపాడుకోవాలని అనేది ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ లక్ష్యంతో హస్త కళాకారులను ప్రోత్సహించాలన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడియెంత నేత నేసిన ఘనత మన కళాకారులది అని తెలిపారు. నెమ్మదిగా కళాకారుల యొక్క ప్రాధాన్యత వెనుకబడి పోతుందని వారిని ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. శ్రీకాళహస్తి, తిరుపతి పుత్తూరులో ఎక్కువగా కళాకారులు చేత స్వయంగా తయారైన వస్తువులను అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ప్రధానమంత్రికి సమర్పించడం జరిగిందని ఇది గర్వించ దగ్గ విషయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా హస్త కళలను విస్తరింప చేయాన్నారు. హైదరాబాద్, ఢిల్లీ, కలకత్తాలో ఉన్నాయని మంచి హ్యాండ్ క్రాఫ్ట్ ఉన్నాయని తెలిపారు. మన జిల్లాలో మన కళాకారుల చేత తయారు చేయబడిన వస్తువులకు ప్రాధాన్యత పెరగాలంటే వాటి ప్రమోషన్ చేయడం చాలా అవసరమన్నారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్, ఎ.పి హ్యాండి క్రాఫ్ట్స్ చైర్మన్తో కలసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కళంకారీ, హ్యాండి క్రాఫ్ట్స్ శాఖా వారు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి వాటి తయారీ విధానం గురించి కళాకారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడి హస్తకళలు సత్యమూర్తి, ఎడి చేనేత వస్త్రాలు రమేష్, ఎ.డి. ఎ.పి.కె.వి.ఐ.బి. వెంకట రావు, ఎ.డి. ఎం.ఎస్.ఎం.ఈ. మూర్తి, ఎల్డిఎం రవి కుమార్, పర్యాటకశాఖ ఆర్‌డి రమణ ప్రసాద్, పిడి డిఆర్‌డిఏ శోభన్ బాబు, ఎపిడి ప్రభావతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్రశేఖర్, సెట్విన్ సీఈవో మోహన్ కుమార్, కళాశృష్టి ఎన్ జి ఓ దశరథ ఆచారి, బాలాజీ వుడ్ కార్వింగ్ ఆర్టిస్ట్ దొరస్వామి, జిల్లా అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

# మామిడి చెట్లు నరికివేత... పోలీసులకు ఫిర్యాదు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఓ రైతుకు సంబంధించిన మామిడి చెట్లను నరికి వేసిన సంఘటన పెనుమూరు మండలంలోని చోటు చేసుకుంది. మండలంలోని గుత్తావాండ్ల ఊరు గ్రామపంచాయతీ కేపీ వడ్డీ గుడిసెలు గ్రామానికి చెందిన పి.చిన్నబ్బా కుమార్తె పి కుమారి వివరాలు మేరకు టీ జయచంద్ర కుమారుడు టీ చిన్నబ్బాకు కలవగుంట రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్876/3 లో1.05 సెంట్లు,876/4 లో0.29,1280/15 లో0.12 సెంట్లు గల భూమిలో గత ఐదు సంవత్సరాలుగా సుమారు 250 మామిడి మొక్కలను పంట సాగు చేస్తున్నాము. అయితే సోమవారం రాత్రి మామిడి చెట్లను నరికేయాడంతో ఆ రైతు కుటుంబం బోరున విలపించారు. ఈ విషయమై



మంగళవారం పెనుమూరు పోలీస్ స్టేషన్‌లో తమ చెట్లను నరికి వేసిన వారిపై అనుమానితంగా ఉన్న మా గ్రామానికి చెందిన నర్సింహులు, భార్య చిన్నక్క, కుమారుడు గోవిందు, హేమంతులు, సుబ్రహ్మణ్యం కుమారుడు చక్రపాణి, జి.రామయ్య కుమారుడు సుబ్రహ్మణ్యం కలిసి తమ మామిడి చెట్టును రంపంతో కోసి నష్టపరిచారని, ఈ విషయమై తగు న్యాయం కల్పించి మా మామిడి చెట్లు నరికి నాకు నష్టం కనిపించిన వారిపై చట్టరీత చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## నూతనఅసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంను ప్రారంభించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం విజయపురం మండలం పన్నూరు సబ్ స్టేషన్ నందు నూతనంగా నిర్మించిన అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనంతరం వారితో కొద్ది సేపు మాట్లాడడమైనది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన నగరి గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి





**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం, నింద్ర మండలం, కూనమరాజుపాళెటంలో వున్న శ్రీ గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి, హనుమాన్ ఉపాసకులు శ్రీ పుం డరీక వరదానంద స్వామి మంగళ వారం మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని తమ నివాసంలో కలిశారు. శ్రావణమాసంలో రానున్న వరలక్ష్మీ వ్రతం రోజున కూనమరాజుపాళెంలో వున్న శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించడానికి ఆహ్వానం అందజేశారు.అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని ఆయనకు అందించి, వేదాశీర్వచనం అందజేశారు. వీరితోపాటు రూపేష్ క్రిష్ణ ఆచార్య,డాక్టర్ రవికుమార్,అనితా జ్యోతి పాల్గొన్నారు.

## బదిలీ అయిన వ్యాయామ ఉపాధ్యాయుని ఘన సన్మానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం డి ఎం పురం పంచాయతీలో ఉన్న డీ.ఎం.పురం ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన బదిలీ అయినా వ్యాయామ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆశ్చర్య ఘటన చోటుచేసుకుంది. సన్మాన గ్రహీత వ్యాయామ ఉపాద్యాయులు తిరుమల రాజు విద్యార్థులనుద్దేశించి మాట్లాడే సమయంలో జోరున వర్షం కురిసిన విద్యార్థులు అలాగే కూర్చుని శ్రద్ధగా వినడం అందరినీ ఆకట్టుకుంది. ఆయన స్టేజ్ దిగి వెళ్ళేశమయంలో విద్యార్థులు భావోద్వేగంతో బోరున విలపించారు. 8సంవత్సరాలుగా పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం పాటుబడిన ఒక మంచి ఉపాధ్యాయులు తిరుమల రాజు అని గ్రామస్థులు మరియు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కొనియాడారు.



# అట్టహాసంగా ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం

**-కూటమి ప్రభుత్వ సుపరిపాలన వివరిస్తూ..ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గురజాల**

**- ప్రజల యోగక్షేమాలు అడుగుతూ ప్రభుత్వ విజయాలను తెలియజేస్తూ ఇంటింటి కార్యక్రమం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలతో పాటు.. చిత్తూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. "సుపరి పాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు నగరపాలక పరిధిలో ఎం.అగ్రహారం, మురుకంబట్టు, టి చవటపల్లి, దొడ్డిపల్లి, కట్టమంచి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లారు. మొదటిరోజు కార్యక్రమాలను ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు సీఆర్ రాజన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులతో కలిసి దొడ్డిపల్లి సప్త కనికలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎం అగ్రహారం, చవటపల్లిలో నీటి సమస్యను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సత్వరం బోరు తవ్విస్తామన్నారు. చవటపల్లిలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక పాఠశాల, వార్డు సచివాలయాలను సందర్శించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు వి.సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, త్యాగరాజులు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం - తెలుగుదేశం నేత జి విజయ్ కుమార్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం 19 వవార్డు రాజీవనగర్ 49 వ బూత్ లొ ప్రతి ఇంటికి వెళ్లి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా కరపత్రాలు అందించారు. వారికి ఈ ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,పరిశ్రమలు, కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు మత్స్యకారులకు 20,000 గుంతల లేని రోడ్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం, రైతుకు 9 గంటల ఉచిత విద్యుత్తు, చేనేతల పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం ,తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15 వేలు రూపాయలు ఇవ్వడం, అర్హత కలిగిన పింఛనుదారులకు నెల నెల 4000 రూపాయలు ఇవ్వడం దివ్యాంగులకు 6000 రూపాయలు పూర్తి వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పించడం ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాబోవు రోజులలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పోలవరం పూర్తి చేయడం అమరావతి రాజధాని పునర్నిర్మాణం చేయడం, నదులు అనుసంధానం చేయడం జరుగుతుందని ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు అందించబోతున్నాము వివరాలు తెలియజేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధించిన అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ క్లస్టర్ గాదిపాకల గోపీనాథ్ యూనిట్ ఇన్చార్జి రామకృష్ణ. సురేష్. తెలుగుదేశం నాయకులు వాసు నాయుడు, శివయ్య, చెంచయ్య, అరుణ్ ,అమరావతి అమ్మ, తులసమ్మ, ద్రాక్షాయని ,బత్తయ్య, పద్మావతి, లోకయ్య, వసంతరావు, మోహన్ ,పరశురాం, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులు సమస్యలు పరిష్కరించాలి.. ఏపీ రైతు సంఘం డిమాండ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రైతులు సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామానాయుడు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి మండలం రెడ్డిపల్లి గ్రామంలో రైతులతో సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడు రైతుల కు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, సబ్సిడీల ద్వారా రైతులకు యంత్ర పరికరాలు మంజూరు చేయాలని, ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సబ్సిడీ విత్తనాలు మంజూరు చేయాలని, పలు రకాల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, రూరల్ మండల కార్యదర్శి మంచల శివకుమార్ ఏర్పేడు సిపిఐ నాయ కులు రమేష్, రైతు సంఘం నాయకులు మల్లీశ్వరయ్య, వెంకటయ్య, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకురాలు బొమ్మక్క మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన నాయకులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆర్ కె.వి బి పేట పంచాయతీ పరిధిలో ఉన్న దళితవాడ చెందిన జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి మెదవాడ రాఘవ మేనత్త తుంగమిట్ట బొమ్మక్క భౌతికయానికి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన.,జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్, అధ్యక్షులు శోభన్ బాబు మండల ఉపాధ్యక్షులు విజయ్, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్, జిల్లా సంయుక్త కార్యదర్శులు నరేష్, రాఘవ, టౌన్ ఉపాధ్యక్షులు సూర్య నర్సింహులు, టౌన్ ప్రధాన కార్యదర్శి మణికంఠ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి వెదురు కుప్పం మండల సీనియర్ నాయకులు శేఖర్, ప్రసాద్, జన సైనికులు పాల్గొన్నారు.

## నేడు సాయిబాబా ఆలయంలో పాలాభిషేకం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఆలయంలో పాలాభిషేకం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు లతా బాలాజీ తెలిపారు. అదేవిధంగా 10వ తేదీ గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం 8:30 గంటలను సామూహిక శ్రీ సద్గురు షిరిడి సాయి వ్రతం నిర్వహించిన ఉన్నట్లు వారు తెలిపారు. ఈ వ్రతంలో పాల్గొనేవారు గురుదక్షిణగా 300 రూపాయలు చెల్లించి పేరు గోత్రము నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఆలయ కమిటీని సంప్రదించాలన్నారు.

# ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి అండగా వుంటాం..

**- అజయ్ కుటుంబంపై దాడికి చేసిన వారిని అరెస్టు చేయాలి..**
**- అజయ్ కుటుంబానికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి భరోసా..**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 'మీరు ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి మేం అండగా వుంటాం.. మీపైన దాడి చేసిన ఎవ్వరినీ వదిలేది లేదు.. పోలీసులు అజయ్ కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి... అలా చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే వారిపై ప్రయివేటు కేసులు పెడదాం.. మీ విషయంలో ఎంత వరకైనా పోరాడుతాం.. మీకు పార్టీ అండగా ఉంటుంది.. ఎవ్వరు భయపడ వద్దు..' అంటూ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అజయ్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. చంద్రగిరి మండలం వైఎస్ఆర్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, అతని కుటుంబంపై టీడీపీ నేతలు దాడులు చేయించి తీవ్రంగా గాయపరచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అజయ్‌కు ఫోన్ చేసి ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి మేమంతా అండగా వుంటాం.. విజయవాడ నుంచి రాగానే పోలీసుల వద్దకు వెళ్లి దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని అడుగుదాం... చేయకుంటే ఆందోళనలు చేద్దాం.. అయినా సరే న్యాయం జరగకుంటే న్యాయస్థానంలో ప్రయివేటు కేసులు ఫైల్ చేసి న్యాయపోరాటం చేద్దాం.. మీకు ఏం జరగకుండా జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి , రాష్ట్ర పార్టీ నేతలు అందరూ అండగా నిలబడతారు.. ఎవ్వరికీ భయపడవద్దు.. ధైర్యంగా వుండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డి కుటుంబంను అన్ని రకాలుగా వేదిస్తుండటంతో ఆయన విజయవాడ నుంచి బాధిత కుటుంబీకులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆ వెంటనే కొంత సేపటికి



జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి అజయ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ఎస్వీయూ పచ్చదనం కోసం విరాళం

**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో పచ్చదనం పెంపొందించేందుకు తిరుపతికి చెందిన యూనియన్ బ్యాంక్ విశ్రాంత సీనియర్ మేనేజర్ ఎమ్ఎస్ దామోదరం గుప్త తన మిత్రుడి జ్ఞాపకార్థం రూ. 25 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ మేరకు బుధవారం వీసీ అప్పారవు, రిజిస్ట్రార్ భూపతినాయుడును కలసి చెక్కును అందజేశారు. పత్తికొండకు చెందిన తన మిత్రుడు 2022 జూలై 2 వతేదీన స్వర్గస్తుడైన సివిల్ అసిస్టెంట్ సర్జన్ కె కాశీనాథ్ పిళ్ళై జ్ఞాపికార్థం చిన్న విరాళాన్ని అందించనట్లు దాత తెలిపారు.

## శ్రీ శక్తి పీఠంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తిరుమల రెడ్డి దంపతులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు. మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు శ్రీ లఘు వారాహీ దేవి (ఉన్మత్త భైరవి) మంత్ర హెూమాలు నిర్వహించారు. రాయలచెరువు గ్రామం తరపున తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి దంపతుల చేత వందలాదిమందిగా తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వాసవి కన్యకా పరమేశ్వరి మహిళా మండలి సభ్యులు అమ్మవారికి సారె సమర్పణ చేశారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు. ఏడవ రోజు సుమారు 10.000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల చెరువు గ్రామస్తులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.



## మూట్ కోర్ట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక రేణిగుంట రోడ్డులోని డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన మూట్ కోర్ట్ పోటీలలో విజయం సాధించిన అభ్యర్థులకు కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ.. 2024- 25 విద్యా సంవత్సరంలో ఏర్పాటుచేసిన మూట్ కోర్ట్ పోటీలలో విజయం



సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మొదటి బహుమతి సాధించిన చిట్యాల సాయి కృష్ణ కౌశిక్, మనీష్ చంద్ర సాయి, యశ్వంత్ కుమార్ రెడ్డి టీంకు పదివేల రూపాయలు నగదును,ద్వితీయ బహుమతి కుమారి మానస,కుమారి మౌనిక,కుమారి విద్య శ్రీ జాస్మిన్‌కు 5000 రూపాయలు నగదును, ఉత్తమ స్పీకర్ సాయి కృష్ణ కౌశిక్ కు 5000,ఉత్తమ మెమోరియల్ కు 5000 రూపాయల నగదు గెలుపొందారు. ఉత్తమ పరిశోధకురాలుగా కుమారి దివ్యచందనకు 5000 రూపాయలు నగదును తిప్పారెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్ బెహరా, ప్రొఫెసర్స్ జూలీ,రష్మీ , రేఖ,శుభమస్తు పాండా,స్వగతిక,వేద వాణి, మ్యాగ్లిన్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లస్కర్ మృతదేహానికి నివాళులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండలంలోని కత్తిరిపల్లె గ్రామంలోని బీసీ కాలనీలో నివసిస్తూ కృష్ణాపురం జలాశయంలో లస్కర్ గా సుబ్రహ్మణ్యం విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన అనంతరం కూడా టెంపరరీగా విధులకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనానికి అడ్డుగా శునకం రావడంతో అదుపుతప్పి రోడ్డుపై గాయపడి తిరుపతి పద్మావతి మెడికల్ కాలేజ్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు కుమారుడు, భార్య కలరు. దేహానికి మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, రమేష్, నీటిపారుదల శాఖ సిబ్బంది మృతదేహానికి నివాళులర్పించారు.

## బదిలీ అయిన పలు ఉపాధ్యాయులకు సన్మానం

**సత్యవేడు మేజర్ న్యూస్:** మండలంలోని మధనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.బదిలీల్లో భాగంగా ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇరుగుళంకు బదిలీ అయిన చిన్నబాబు,ఆంగ్ల ఉపాధ్యాయులు గోపి నాగరాజు,సోషల్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం,పిడి స్వర్ణ, స్పెషల్ ఎడ్యుకేషన్ దయ తదితరులకు ఉపాధ్యాయ బృందం పూలమాలవేసి సాలువతో ఘనంగా సత్కరించారు.విద్యార్థులకు బోధన,విద్యా ప్రగతి తదితర అంశాలపై బదిలీ అయిన ఉపాధ్యాయులు చేసిన సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు విమల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## యాడాది పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను వివరించిన తిరుమలరెడ్డి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సారం, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సూచనల మేరకు రామచంద్రపురం మండలం రావిళ్ళవారిపల్లి పంచాయతీ బ్రాహ్మణ కాలవ ఏ ఏ డబ్ల్యు నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో శాసనసభ్యులు పులివర్తి నాని మండలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలోని ప్రజలకు వివరించారు. మండలంలోని మూడు కోట్ల 50 లక్షలతో గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గుడ్డోడు కనుమ రోడ్డును మూడున్నర కోట్ల రూపాయలతో రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాయల చెరువు కట్టపై బస్సు షెల్టర్ ఫిష్ మార్కెట్ నిర్మించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్ చౌదరి, రావిళ్ళ గిరిబాబు, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాధవయ్య రాయల్, కోటేశ్వర్ రెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ధనంజయలు రెడ్డి, జవాది ప్రకాష్ యాదవ్, వెంకటేష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సిద్దయ్య యాదవ్, సోము రాయల్, జేడీ జగన్ రాయల్, సుబ్రహ్మణ్యం యాదవ్, సునీల్ యాదవ్ పాల్గొన్నారు.



## పరంధామ రెడ్డి కర్మకాండలలో పాల్గొన్న సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్

**వరదయ్య పాలెం, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజక వర్గం పరిధిలోని వరదయ్యపాలెం మండలం నాగనందాపురం గ్రామానికి చెందిన ఆర్. పరంధామ రెడ్డి స్వర్గస్తులైనారు ఈరోజు వారి కర్మ క్రియలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ హాజరై, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నాగనందాపురం గ్రామానికి వెళ్లి పరంధామ రెడ్డి నివాసాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పరంధామ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు దయాకర్ రెడ్డి, తిలక్ బాబు, మణి నాయుడు,చిన్న, నిరంజన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాకేష్, భాస్కర్ రెడ్డి, మల్లి కార్జున్ రెడ్డి,రమేష్ , శివ, వినోద్ మహీంద్రా, హరి,శోభన్ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో తగ్గిన ఇంటర్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు అనూహ్యంగా తగ్గడం గమనార్హం. జిల్లాలోని 76 ప్రభుత్వ కళాశాలలతో పాటు ఏపీ మోడల్ స్కూల్స్, వెల్ఫేర్, కేజీబీవీ, ఎయిడెడ్ కళాశాలలో సుమారు 100కు పైగా ప్రవేశాలు తగ్గినట్లు అధికారులు వెల్లడించిన గణాంకాలు చెబుతున్నాయి. అలాగే ఏపీ రెసిడెన్సియల్ స్కూల్స్‌నూ, హైస్కూల్ ప్లస్, బీసీ వెల్ఫేర్ సంస్థలలో గత ఏడాది కంటే 800 అడ్మిషన్లు తగ్గినట్లు తెలుస్తోంది. దీంతో పాటు 109 ప్రైవేటు కళాశాలలో సైతం 1648పైగా సీట్లు ఖాలీగా ఉన్నట్లు సమాచారం.

## ఈనెల చివరి వరకు ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్‌లో భారీ స్థాయిలో అడ్మిషన్లు తగ్గిన నేపథ్యంలో కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 31వరకు గడువు పొడిగించినట్లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు ఎయిడెడ్, రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్, హైస్కూల్ ప్లస్, మోడల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రక్రియను ఈనెల చివరివరకు కొనసాగించనున్నట్లు ఆర్ ఐ ఓ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



## మెగా జాబ్ మేళాకి 50 మందికి ఉద్యోగ అవకాశాలు

**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొత్తవీధిలోని ఆ సంఘ కార్యాలయంలో నిర్వహించి ఉచిత మెగా జాబ్ మేళాలో 50 మంది ఉద్యోగ అవకాశాలు పొందినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందుకుర్తి నరసింహులు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఈ మేళాలో పేటీఎం, హైదరాబాద్ కు చెందిన జడ్జి కంపెనీ, రిపోర్టెడ్ రిటైర్డ్ సంస్థ, అపోలో సంస్థల ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లా నుంచి సుమారు వంద మందికిపైగా నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన వారికి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ అధికారిణి స్నేహ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దండుకుర్తి నరసింహులు మాట్లాడుతూ తమి సంస్థ ద్వారా చేపట్టిన ఉచిత మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని, భవిషత్ లో మరెన్ని జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ కంపెనీల ప్రతినిధులు కిప్రో, రాజు, వాసు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీధర్, హేమచంద్రకుమార్, కోశాధికారి మధు, సురేష్, సుకుమార్, రామ్మూర్తి, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## ప్రతిభా విద్యార్థులకు నగదు బహుమతి

**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరంలో పదో తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభ విద్యార్థులకు, 6,7,8,9 తరగతుల విద్యార్థులకు జమున స్టోర్ అధినేత రామ్ గోపాల్ దంపతులు నగదు బహుమతిగా అందజేశారు. పదో తరగతిలో 586 మార్కులు సాధించిన శ్రీమాధురికి 5 వేలు, 550 మార్కులు పైన సాధించిన విద్యార్థులకు 2500 రూపాయలు బహుమతిగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో బహుమతిగా ప్రధానం చేస్తామని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు విజయ, మల్లీశ్వరి, ఎన్సిసి టీచర్ భారతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.




## అమర్ పుట్టినరోజు అన్నదానం

**పలమనేరు మేజర్ న్యూస్:** మాజీ మంత్రివర్యులు పలమనేరు శాసనసభ్యులు నూతన కాల్వ అమర్నాథరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద సరస్వతి కేఫ్ అధినేతవి. ఎం. రూపేష్, జనసేన నాయకులు జిల్లేడు అరుణ్ కుమార్, కూటమి నేతలు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పేదలకు అన్నదానం చేస్తూ అమర్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్ బి సి కుట్టి,కార్యదర్శి గిరి,రాష్ట్ర కురవ గౌడ్ సంఘం డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్,మైనార్టీ నాయకులు ఖాజా పీర్, కౌన్సిలర్ నాగరాజు,దీపికా కృష్ణమూర్తి, బి ఆర్ సి కుమార్, లాయర్ జగదీష్,కోటి, జగ్గా, పసుపులేటి రాజేష్,సుబ్బు, జగదీష్,జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పొగాకు, మిర్చి, పత్తి పంటలకు గిట్టుబాటు ధర లేదు -పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి రెవెన్యూ ,మేజర్‌న్యూస్:** భారత దేశంలో మామిడి పంటకు దేశంలో చిత్తూరు జిల్లాలో ఎక్కువ పండిస్తున్నారు.తోతపురి మామిడి రకం రైతులు గిట్టుబాటు ధర కావాలని అడిగితే 4 రూపాయలు ఇస్తామని చెప్పారు, ఎక్కడ అమలు చేయడం లేదు. పెద్ద జ్యూస్ ఫ్యాక్టరీలు తీసుకుంటున్నాయి, చిన్న ఫ్యాక్టరీలు తీసుకోవడం లేదు. మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మేము చిన్నప్పటి నుంచి చూస్తున్నాము, ఇంత దారుణంగా రైలు పడిపోవడం చూడ లేదు. ఈనెల 9 తేదీ బంగారు పాల్యం లో జగన్ మోహన్ రెడ్డి మార్కెట్ యార్డుకు వస్తారు. భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిట్టుబాటు ధర ఇవ్వడంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలం అయ్యింది. రైతులు ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితి వచ్చింది. 2 రూపాయలకు మామిడి కాయలు అమ్మ కానికి రైతులు సిద్ధం అయ్యారు. రైతును ఆదుకోవాలి అనే ఆలోచన లేదు ఈ ప్రభుత్వం కు లేదు. రైతు కష్టాలు పట్టించుకోవడం లేదు. దాదాపు లక్షల హెక్టార్ల లో మామిడి పంట రోడ్లు పాలు అయ్యింది. ప్రభుత్వం కు వత్తాసు పలుకుతున్న ఈనాడు పత్రిక పెద్దిరెడ్డి పై విషపు రాతలు రాశారు. సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో మామిడి రైతులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం దగ్గర ఉండి కొనుగోలు చేయాలి, ఎక్కడ అమలు చేయడం లేదు. జ్యూస్ ఫ్యాక్టరీలు వద్ద రైతులు పడి గాపులు కాస్తున్నారు. ఎల్లో మీడియా ద్వారా దారుణమైన విషపు రాతలు రాస్తున్నారు . మామిడి పంట పండిస్తే ఎక్కడ ఉరి వేసుకోవాలో అని తోటలు నరుకున్ని ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారు. తుఫాన్ లు వచ్చే సమయంలో చేసే సహాయక కార్యక్రమాలు తరహాలో ఆదుకోవాలి. చంద్రగిరి లో మామిడి తోటలో క్షేత్రస్థాయి పరిశీలిస్తే రైతులు కంట కన్నీరు వస్తోంది .అబద్ధాలతో నిత్యం పండగలు చేసుకుంటున్నారు, వాళ్ళు సంబరాలు చేసుకుంటున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కామెంట్స్. మీరు అధికారంలో ఉంది మీరు మాపై విష ప్రచారం చేస్తున్నారు. రోజుకు 100 అక్రమ కేసులు పెడుతున్నారు. 98 శాతం జ్యూస్ ఫ్యాక్టరీలు టిడిపి కు చెందిన వారివే. రైతులకు మేలు చేయాలన్నారు.

## స్కిల్స్ లో సమస్యలు పరిష్కారం



**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుంచి లైఫ్ స్కిల్స్ పై అవగాహన కలిగి ఉండే జీవితంలో ఎదురయ్యే సమస్యలను దీటుగా ఎదుర్కొని పరిష్కరించుకోగలరని మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ అన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వేదికగా గత మూడు రోజులుగా లైఫ్ స్కిల్స్ బోధన సిబ్బందికి అందించిన శిక్షణ బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎనిమిదో తరగతి నుంచి స్కూలు విద్యార్థుల పాఠ్యాంశాలలో జీవన నైపుణ్యాల గురించి పొందుపరిచడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. మహిళా విశ్వవిద్యాలయంలో చేరే విద్యార్థులకు జీవన నైపుణ్యాల మీద మూడు రోజులు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. అని తెలియజేశారు. దీంతో విద్యార్థులలో పరిపక్వత అభివృద్ధి చెందుతుందన్నారు. శిక్షణ పొందిన అధ్యాపకులు విద్యార్థులకు శిక్షణ అందించడంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ డాక్టర్ సంజీవ్ కుమార్, డీన్ ప్రొఫెసర్ సి వాణి, డాక్టర్ జి శిరీష, డాక్టర్ వజిహాబాను, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో- జిల్లా అధ్యక్షులు భూమన

**పలమనేరు మేజర్ న్యూస్:** గంగవరం మండలంలోని ఆర్ వి ఆర్ టవర్స్ నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మొదట వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సీఎం జగన్ చెప్పిన మాటలు నాకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు ఇవ్వాలన్నారు. రాజకీయాలలో విశ్వసనీయత కలిగి ఉండాలన్నారు. అనంతరం బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ.... ప్రతి ఇంటికి వెళ్లి వారు చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. వారు మేనిఫెస్టోలో పొందుపరిచిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. విద్య రంగం, వైద్య రంగంలో హై స్కూల్లో చదువుకున్న పేద పిల్లవాడు కూడా అమెరికాకు వెళ్లడం జరిగిందన్నారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అన్న వారు టిడిపి వాళ్ళు చేయవద్దు అంటే కూడా వారికి కూడా న్యాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించి అందులో మనము ప్రజలకు ఎంత మేలు చేశామో ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఎంత మేలు చేసిందో తెలుసుకోవచ్చు అన్నారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేపట్టలేదన్నారు. ఇలా ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో గణేష్ యాదవ్, హేమంత్ కుమార్ రెడ్డి, మండి సుధా, చంగారెడ్డి, మురళీకృష్ణ, చలపతి రెడ్డి, చంద్రన్న, బాలాజీ నాయుడు, రంగనాథ్, రఘునాథ్, రహీం ఖాన్, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, హైదర్, షబ్బీర్, కమల్, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, గిరి రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రాజారెడ్డి, నాయ కులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## జిమ్ లో తాగునీటి సౌకర్యం కల్పించండి...

**చిత్తూరు(అర్బన్) మేజర్ న్యూస్:** మెసానిక్ మైదానం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిమ్ లో తాగునీటి సౌకర్యం కల్పించాలని ఫిట్‌నెస్ ఔత్సాహికులు వేడుకుంటున్నారు. చిత్తూరు లోని మెసానిక్ మైదానం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిమ్ లో కనీసం తాగునీరు సౌకర్యాలు కల్పించలేదని జిమ్ కు వ్యాయామం చేసేందుకు వచ్చేవారు మండిపడుతున్నారు. రోజు ఉదయం,సాయంత్రం జిమ్ చేసి మంచినీరు తాగి సేద తీరదామంటే తాగడానికి మంచినీళ్లు లేవని వాపోతున్నారు. ఎన్నిసార్లు అడిగినా ఇప్పటివరకు నీటి సౌకర్యం కల్పించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.నెలకు మాత్రం కచ్చితంగా రూ.500 జిమ్ ఫీజు వసూలు చేస్తున్నారే కానీ తాగడానికి నీటి సౌకర్యం మాత్రం కల్పించడం లేదన్నారు.సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



## స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించాలి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిని ఆక్రమించి దుకాణాలు నిర్వహిస్తున్న వారు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలిగించుకోవాలని ఈ ఆక్రమణల వల్ల ప్రజలు, వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ దుకాణ దారులకు సూచించారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద నుంచి రైల్వేస్టేషన్ వరకు జాతీయ రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసి ఉన్న దుకాణాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించి దుకాణ దారులకు హెచ్చరికలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని



జాతీయ రహదారి ఆక్రమణలకు గురికావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజలు ప్రమాదాలకు గురికాకూడదని స్వచ్ఛందంగా దుకాణ దారులు దుకాణాలు తొలిగించుకోవాలని సూచించడం జరిగిందన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణకి స్వాగతం

**రేణిగుంట మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం కుటుంబ సభ్యులతో రేణిగుంట



అంతర్జాతీయ విమానాశ్రయం విచ్చేసిన రాజ్య సభ సభ్యులు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ. వీరికి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ శ్రీకాళహస్తి స్వామి వారి శేషవస్త్రముతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గన తిరుమలకు బయలుదేరారు.

## వీసీ కోసం మళ్లీ సెర్చ్ కమిటీ

**ఇప్పటికే రెండు సెర్చ్ కమిటీల నియామకం కొలిక్కిరాని ఎంపిక**

**మూడో సెర్చ్ కమిటీని నియమించే పనిలో ఉన్నత విద్యామండలి**

**తిరుపతి మేజర్ న్యూస్ ప్రతినిధి:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెగ్యులర్ విసి కోసం ఉన్నత విద్యా మండలి మళ్లీ సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఎస్వీయూ వీసీ నియామకంపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ఏడాదిగా పూర్తి స్థాయి వీసీ నియామకంపై రెండు సార్లు సెర్కమిటీలను నియమించి వీసీని నియమించలేక చేతులెత్తేసింది. గత నెలలో సమావేశమైన రెండవ సెర్చ్ కమిటీ ఓ మంత్రి తోడళ్లుడు ప్రతిపాధించిన రెండు పేర్లతో పాటు ప్రస్తుత ఇంచార్జి వీసీ పేరును ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేధిక సమర్పించింది. కానీ తాను ప్రతిపాధించిన వ్యక్తిని పక్కన పెట్టారని కూటమిలో భాగమైన ఓ ప్రధాన పార్టీనేత మండిపడ్డట్టు సమాచారం దీంతో వీసీ నియామక ప్రక్రియ సందిగ్ధంలో పడింది. మొదటి, రెండవ సెర్చ్ కమిటీ సమర్పించిన నివేధికలను రద్దు చేసి ప్రస్తుతం మరోసారి మూడవ దఫా సెర్చ్ కమిటీని నియమించేందుకు ఉన్నత విద్యామండలి కసరత్తు ప్రాంభించినట్లు విశ్వసనీయ సమాచారం.

## సిపాయి భరోసా పంపిణీ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం బుధవారం మండలంలోని నారాయణపురంలో పర్య టించారు. గ్రామానికి చెందిన సోమయ్య ఇటీవల మృతి చెందారు. ఆయనకుటుంబ సభ్యులను ఓదార్చి సిపాయి భరోసా కింద నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో రత్నం రెడ్డి, బాలాజీ రెడ్డి, భరత్ రెడ్డి, డాక్టర్ బాబు, నాయకులు పాల్గొన్నారు.



## తిమ్మరాజుపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**పాల్గొన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు**

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఇంటింటికి ప్రచారం ప్రారంభించిన సీఎం చంద్రబాబు. ఇంటింటికి వెళ్లి బాగున్నారా అంటూ అప్యాయంగా పలక రించిన సీఎం. ప్రభు త్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు. ఇంట్లో ఉన్న వారి వివరాలు పిల్లలు ఎంత వరకు చదువుకున్నారు..



డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నారా.. గ్యాస్ కనెక్షన్ ఉందా లేదా అంటూ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు.ఓ ఇంటిలో తమకు బాత్రూం లేదని చంద్రబాబు దృష్టికి తెచ్చిన ఓ గృహిణి.బాత్రూం కట్టుకునేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్న సీఎం.ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందడానికి ఇంకేం చేస్తున్నారని వెంకటేష్ అనే తిమ్మరాజుపల్లికి చెందిన వ్యక్తిని అడిగిన చంద్రబాబు. ఆవులు కొనుక్కుంటే ఆర్థికంగా మరింత ఆదాయం వస్తుందని సూచించి.. ఆ మేరకు సాయం చేస్తామని చెప్పిన సీఎం.

## బాబు మేనిఫెస్టో గుర్తు చేస్తూ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరణ

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు చంద్రబాబు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉమ్మడి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు ఎస్ఆర్ పురం మండలం దీపిక కళ్యాణమండపంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమంపై రీకాలింగ్ చంద్రబాబు నాయుడు అని మేనిఫెస్టో గుర్తు చేస్తూ క్యూఆర్ కోడ్ మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపాలక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసాల మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ఒక సంవత్సరం గడిచిన ప్రజలకు ఎలాంటి హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు రాష్ట్రంలో సంపద సృష్టి అని చెబుతూ ఎలాంటి సంపద సృష్టించకుండా అప్పుల భూమిలో పడేస్తున్నారన్నారు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ బాబు నయవంచకుడు అని మోసాల మేనిఫెస్టో పెట్టి ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కుతాడని అన్నారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని రానున్న రోజుల్లో ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, మండల అధ్యక్షులు మనీ ,వెంకటరెడ్డి, శేఖర్ రాజు, విజయ్ కుమార్ రెడ్డి, పద్మనాదం రెడ్డి, తులసి యాదవ్, విజయ్ బాబు, డివి డిల్లయ్య, యువ నాయకుడు శ్యామ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## జగన్మోహన్ రెడ్డిని కలసిన పవన్ ప్రసాద్

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ డి.వి డిల్లెయ్య కుమారుడు పవన్ ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. బుధవారం విజయవాడలోని తాడేపల్లి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని



గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ డివి డిల్లయ్య కుమారుడు పవన్ ప్రసాద్ కలిశాడు ఆయనకు సాలువ కప్పి సన్మానం చేశాడు నియోజకవర్గం లోని సమస్యలు, సోషల్ మీడియా, కూటమి ప్రభుత్వం పనితీరుపై పనితీరును ఆయన దృష్టికి తీసుకెళ్లారు రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి చేయూత అందిస్తామని తెలియజేసినట్లు మీడియాకు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన మెగా డీఎస్సీ పరీక్షలు

**30,952 మంది విద్యార్థులు హాజరు : డిఇఓ**

**తిరుపతి మేజర్ న్యూస్ ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా జరిగిన మెగా డీఎస్సీ 2025 పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి.

జూన్ 6 నుంచి డీఎస్సీ పరీక్షలుకు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం పరీక్షలకు తిరుపతిలోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, అయాన్ డిజిటల్ జోన్ జూ పార్క్ రోడ్, పుత్తూరులోని శ్రీవెంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, కోటలోని ఎన్.బి.కె.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఆర్ట్స్, అలాగే ఎన్.బి.కె.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 8 పరీక్ష కేంద్రాలలో ఆన్లైన్ ద్వారా ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. జూన్ 6 నుంచి నేటి వరకు జరిగిన డీఎస్సీ పరీక్షలకు 33000180 మంది విద్యార్థులకు గాను 30,952 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎం కుమార్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. డీఎస్సీ పరీక్షలకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలియజేశారు.

## ఎం.వి.ఆర్, డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**పలమనేరు మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని సాయినగర్ లోగల ఎం.వీ.ఆర్ డిగ్రీ కళాశాల నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోషియేషన్ అధ్యక్షులు డా, యుగంధర్, సెక్రటరీ డా,మల్లికార్జున రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీసుధ,తో పాటు కళాశాల కరెస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి, డైరెక్టర్ కిషోర్ కుమార్, పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, రక్తదాన ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. దాదాపు 30మంది ఎన్ఎస్ఎస్ వాలంటీరులు, ఇతరులు రక్త దానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి సుధ, రక్తదానం చేసిన వాలంటరీలను అభినందించి, భవిష్యతలో మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రోత్సహించారు.




## సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే

**ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్‌కి**

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం కమ్మగుట్టపల్లె పంచాయతీ పరిధిలో సుపరిపాలనతో తొలిఅడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరధం పట్టారు. సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారానికి విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కమ్మగుట్టపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజలకు క్షుణ్ణంగా వివరించి కరపత్రాలను అందించారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ఆరా తీశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ మాట నిలబెట్టుకుందని, ఏడాది కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమై మౌలిక సదుపాయాలను గుర్తించి అభివృద్ధి చేసి చూపిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, నాయకులు లోకేష్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గోన్నారు.



